Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

మంగళవారం, 4 మార్చి, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD






# మా వాటా తేల్చండి!

**మా రాష్ట్ర నీటి ప్రయోజనాలే మాకు ముఖ్యం**

**కృష్ణాజలాల్లో న్యాయబద్ధమైన వాటా కేటాయించాలి**

**టెలీమెట్రీ యంత్రాలు ఏర్పాటు చేయండి.. మేమే ఖర్చు భరిస్తాం**

**గోదావరిలో తెలంగాణ నికర జలాల వాటా తేల్చాలి**

**అనుమతులు లేకుండానే 'బనకచర్ల' రూపకల్పన చేసింది..**

**తెలంగాణ ప్రాజెక్టులకు ఆర్థిక సాయం అందించండి**

**పాలమూరురంగారెడ్డి, సీతారామ, సమ్మక్కసాగర్‌కు క్లియరెన్స్‌లు ఇవ్వండి**

**కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వినతి**

**హైదరాబాద్, మార్చి 3:** తెలంగాణ నీటి ప్రయోజనాలు కాపాడుకునే విషయంలో తాము ఏమాత్రం రాజీపడబోమని కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కృష్ణా నదీజలాల్లో తెలంగాణకు న్యాయబద్ధమైన వాటా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కృష్ణా నదీపరివాహకంలో సుమారు 70 శాతం తెలంగాణలో ఉంటే కేవలం 30 శాతం మాత్రమే ఏపీలో ఉన్నందున కృష్ణా జలాల్లో 70 శాతం వాటా తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. గోదావరికి సంబంధించి తెలంగాణ వాటా నికర జలాలు తేల్చిన తర్వాతే ఏపీ ప్రాజెక్టులపై నిర్ణయం తీసుకోవాలన్నారు. ఢిల్లీలో జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సోమవారం సాయంత్రం భేటీ అయ్యారు. కృష్ణా, గోదావరి నదీజలాలకు సంబంధించి తెలంగాణ - మిగతా 2వ పేజీలో



# కరీంనగర్‌లో కొమురయ్య.. నల్లగొండలో శ్రీపాల్‌రెడ్డి

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ, పీఆర్‌టీయూ అభ్యర్థుల ఘన విజయం**


**కొనసాగుతున్న 'కరీంనగర్' పట్టభద్రుల ఓట్ల లెక్కింపు**

**రేపటిలోగా ఫలితం తేలే అవకాశం**

**కరీంనగర్/నల్లగొండ, మార్చి 3:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ, పీఆర్‌టీయూ విజయదుందుభి మోగించాయి. సోమవారం వెలువడిన ఫలితా ల్లో కరీంనగర్‌మెదక్- -నిజామాబాద్‌ఆదిలాబాద్ ఉపాధ్యాయ బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య మొదటి ప్రాధాన్య ఓటుతోనే ఘన విజయం సాధించారు. నల్లగొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యా య ఎమ్మెల్సీగా పీఆర్‌టీయూ అభ్యర్థి పింగళి శ్రీపాల్‌రెడ్డి రెండో ప్రాధాన్య ఓట్లతో గెలిచారు. కరీంనగర్-మెదక్- నిజామాబాద్ ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతోంది.

**51% అధిగమించిన కొమురయ్య**

కరీంనగర్-మెదక్- -నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఓట్ల లెక్కిం పు సోమవారం ఉదయం 8 గంటలకు కరీంనగర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియం లో ప్రారంభమైంది. మొదటి ఫలితంగా ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి రాత్రి 9:30 గంటలకు వెల్లడించారు. ఉపాధ్యాయ - మిగతా 2వ పేజీలో



# బడుల్లో నాణ్యమైన విద్యనందించాలి

**విద్యపై ఎంత వెచ్చించినా ఫలితాలు అంతంతమాత్రమే**

**సర్కార్ స్కూళ్ల తనిఖీలు వదిలేసి.. డీఈవోలు, ఎంఈవోలు సొంత పనులు చేసుకుంటున్నరు**

**విద్యాసంస్కరణలపై సమీక్షలో మంత్రి అసంతృప్తి**



**హైదరాబాద్, మార్చి 3:** 'ఫిన్‌లాండ్, ఫ్రాన్స్, యూకే లో అమలవుతున్న విద్యాప్రమాణాలపై అధ్యయనం చేయాలి. తెలంగాణ పిల్లలకూ ఆ స్థాయి విద్య అందించాలి. పాఠ్యాంశాలు మారాలి. ఇప్పటికే గుజరాత్ నుంచి ఏటా 30u40 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు సింగపూర్‌కు వెళ్తున్నారు. అక్కడి విద్యావిధానా లను అధ్యయనం చేస్తున్నారు. అదే తరహాలో త్వరలో మన బృందం సింగపూర్‌లో పర్యటిస్తుంది. అందుకు సం బంధించిన విధి విధానాలు సిద్ధం చేయాలి. పర్యటన అనంతరం మన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి' అని - మిగతా 2వ పేజీలో

# డేంజర్ వైరస్ కాంగ్రెస్

**సీఎం రేవంత్ పాలనలో తెలంగాణ ఆర్థిక వృద్ధి డౌన్**

**బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్నిరంగాల్లో అగ్రగామి**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**హైదరాబాద్, మార్చి 3:** కరోనా కన్నా ప్రమాదకర వైరస్ కాంగ్రెస్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెం ట్ కేటీఆర్ సోమవారం 'ఎక్స్'లో పేర్కొన్నారు. అసమర్థ సీఎం రేవంత్ రాష్ట్ర ఆర్థిక వృద్ధికి గొయ్యి తీసి పాతరేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రగామిగా వెలిగిన తెలంగాణ ను సీఎం రేవంత్ ఇప్పుడు అట్టడుగు స్థానానికి పడదోశారని ధ్వజమెత్తారు. గతేడాది 10 శాతం జీఎస్టీ వసూలు నమోదైం దని, ఈసారి ఒకే ఒక్కశాతం వృద్ధికి పడిపోవడం సిగ్గు చేటన్నారు. సీఎం చెత్త నిర్ణయా లతోనే రాష్ట్రానికి ఈ పరిస్థితి వచ్చిందని విమర్శించారు. ప్రభుత్వ పెద్దల కమీషన్లు ఆకాశాన్ని అంటుతుంటే, రాష్ట్ర రాబడులు మాత్రం కుప్పకూలుతున్నాయని దుయ్యబట్టారు. సీఎం 'డ్యామేజ్ డైవర్షన్' కుట్రలు తెలంగాణ గడ్డపై ఎప్పటికీ సాగవని హితవు పలికారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం లో సెంటీమీటరైనా తవ్వించడమైనా చేతకాని సీఎం, 12 కి.మీ టన్నెల్ పూర్తిచేసిన బీఆర్ఎస్ పాలనపై నిందలు వేయడం సిగ్గుచేటన్నారు. ఎలాంటి ప్రణాళిక లేకుండా ఎస్ఎల్‌బీసీ పనులు మొదలు పెట్టి, నాలుగు రోజులు కాకముందే ఎనిమిది మంది అమాయకుల ప్రాణాలను ఫణంగా పెట్టిన పాపం సీఎందేనని మండిపడ్డారు. ఉమ్మడి పాలనలో కాంగ్రెస్ ప్రభు త్వం ఆ పనులకు రూ.3,300 కోట్లు ఖర్చు చేసిందని, బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 3,900 కోట్లు వెచ్చించిందన్నారు. కాంగ్రెస్ సర్కారు కన్నా తమ ప్రభుత్వం రూ.600 కోట్లు ఎక్కువ ఖర్చుచేసిందని గుర్తుచేశారు. అలాంటి ప్రభుత్వం పై సీఎం నిందలు వేయడం సీఎంకు తగదన్నారు. తమ ప్రభుత్వ హయాం లో కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా 203 కి.మీ మేర సొరంగం తవ్వించామని, అయినప్పటికీ.. ఎస్ఎల్బీసీలో జరిగిన ప్రమాదం వంటిది ఒక్కటైనా జరగలేదన్నారు. సీఎం గల్లీ నుంచి ఢిల్లీదాకా కమీషన్లిచ్చే ప్రాజెక్టులు చేపట్టార ని, ఇప్పటికైనా సీఎం చేసిన తప్పును ఒప్పుకోవాలని హితవు పలికారు.

# మరో ఎమ్మెల్సీ సమరం!

**ఎమ్మెల్యే కోటాలోని ఎమ్మెల్సీ స్థానాలకు నగారా**

**నోటిఫికేషన్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం**

**ఈ నెల10వ తేదీ వరకు నామినేషన్ల ప్రక్రియ**

**11న నామినేషన్ల పరిశీలన.. 13న ఉపసంహరణ**

**20న పోలింగ్.. అదేరోజు సాయంత్రం కౌంటింగ్**

2లో



# నిధులకు కొత్తమార్గం!

**'సోషల్ ఇంపాక్ట్ బాండ్ల'ను తీసుకొచ్చే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం**

**ఇప్పటికే ఈ తరహా బాండ్లను ప్రవేశపెట్టిన మహారాష్ట్ర, రాజస్థాన్**

**'ఎస్ఐబీ'లతో ఇటీవల రూ.వెయ్యి కోట్లను సమీకరించిన నాబార్డ్**

**అమలు చేసేందుకు మధ్యప్రదేశ్ ప్రణాళికలు**

**రాష్ట్రంలో కూడా ఎస్ఐబీలను తీసుకొచ్చేందుకు సర్కారు సమాలోచనలు**

**2025-26 బడ్జెట్‌లో రూ.3,000కోట్లు**

**సమీకరించేందుకు ఆర్థిక శాఖ ప్రతిపాదనలు**




**హైదరాబాద్, మార్చి 3:** ఆదాయం తగ్గడంతో నిధుల సమీకరణపై తెలంగాణ ప్రభుత్వం కొత్త - మిగతా 2వ పేజీలో

# నిధులకు కొత్తమార్గం!

(మొదటి పేజీ తరువాయి)

మార్గాలను అన్వేషిస్తోంది. అందులో భాగంగా 'సోషల్ ఇంపాక్ట్ బాండ్ల(ఎస్ఐబీ)' ద్వారా నిధులను సమీకరించుకునేం దుకు ప్రభుత్వం సమాలోచనలు చేస్తోంది. ఈమేరకు ఇటీవల ప్రభుత్వం ఆర్థిక శాఖ ను ఆదేశించింది. సోషల్ ఇంపాక్ట్ బాండ్ల ను స్టాక్ మార్కెట్‌లో ఇష్యూ చేయడం ద్వారా ఆదాయాన్ని సమీకరించుకునేందుకు ఉన్న అవకాశాన్ని ఆర్థిక శాఖ ప్రభు త్వం దృష్టికి తీసుకొచ్చినట్లు సమాచారం. దీంతో 2025 బడ్జెట్‌లో ఎస్ఐబీలను ప్రభుత్వం ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఎస్ఐబీలనే డెవలప్‌మెంట్ ఇంపాక్ట్ బాండ్స్ అని కూడా అంటారు. సామాజిక సమస్యలను పరిష్కరించడానికి ప్రవేశపెట్టే ఆర్థిక సాధనాలు సోషల్ ఇంపాక్ట్ బాండ్స్. ప్రభుత్వాల బడ్జెట్ తగ్గుతున్నప్పుడు సామాజిక సమస్యలను పరిష్కరించడానికి, వెనుకబడిన వర్గాల వారికి మెరుగైన సేవలను అందించేందుకు ఈ బాండ్లు సాయపడుతాయి.

**3,000కోట్లు సేకరణకు ప్రణాళికలు:** ఎస్ఐబీలను ఇష్యూ చేయడం ద్వారా నాబార్డ్ ఇటీవల రూ.వెయ్యి కోట్లను సమీకరించింది. దేశంలో ప్రస్తుతం మహారాష్ట్ర, రాజస్థాన్ ప్రభుత్వాలు మాత్రమే ఎస్ఐబీలను ప్రవేశపెట్టాయి. ఇందులో మహా రాష్ట్ర ఆరోగ్య రంగాన్ని మెరుగుపర్చడానికి బాండ్లను ఇష్యూ చేసింది. రాజస్థాన్ ప్రభు త్వం 2015లో బాలికల అక్షరాస్యతను పెంచడం కోసం ఈ బాండ్లను తీసుకొచ్చింది. ఇప్పుడు తాజాగా మధ్యప్రదేశ్ రాష్ట్రం కూడా ఎస్ఐబీలను తీసుకొచ్చేందుకు సిద్ధమైంది. త్వరలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో ఆ రాష్ట్రం ఎస్ఐబీలను ప్రకటించ నుంది. ఈ క్రమంలో తెలంగాణ ప్రభు త్వం కూడా 2025-26 బడ్జెట్‌లో ఎస్ఐబీ లను ప్రవేశపెట్టాలన్న ఆలోచనలో ఉన్న ట్లు తెలుస్తోంది. ఈ మేరకు తొలి విడత కింద రూ.3,000 కోట్లు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. రూ.3,000కోట్లతో తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించాలని నిర్ణయించింది. ఇటీవల జరిగిన బడ్జెట్ ముందస్తు సమావేశాల్లో ఆర్థిక శాఖ అధికారులు ఈ మేరకు ప్రతిపాదనలు చేసినట్లు సమాచారం. ఇది విజయవంతమైతే మరిన్ని నిధులను సమీకరించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

**పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం..:** ఏదైనా ఒక సామాజిక సమస్యను ఎజెండాగా చేసుకొని పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యంతో ప్రభుత్వం స్టాక్ మార్కెట్‌లో సోషల్ ఇంపాక్ట్ బాండ్స్ ను ఇష్యూ చేస్తుంది. ఎన్ఎస్ఈలోని సోషల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎస్ఎస్ఈ) ద్వారా ప్రభుత్వం ఈ బాండ్లను విడుదల చేసి.. నిధులను సమీకరించు కోవాలని చూస్తోంది. ఇవి ప్రభుత్వాలు విడుదల చేసే రెగ్యులర్ బాండ్ల కంటే చాలా భిన్నంగా ఉంటాయి. వచ్చిన లాభాల ఆధారంగా ప్రైవేట్ భాగస్వామికి చెల్లింపు పద్ధతి ఉంటుంది. ఈ బాండ్స్ విజయవంతమైతేనే ప్రైవేట్ భాగస్వామికి చెల్లింపులు ఉంటాయి. కేంద్రం కూడా సోషల్ ఇంపాక్ట్ బాండ్లను ప్రోత్సహిస్తోంది. 2022లో ఆరోగ్యం, విద్య, ఉపాధి రంగాల్లో సేవలను అందించడానికి 10 మిలియన్ డాలర్లతో నాలుగు బాండ్లను కేంద్రం ఇష్యూ చేసింది.

# బడుల్లో నాణ్యమైన విద్యనందించాలి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశించారు. హైదరాబాద్‌లో సోమవారం ఆయన విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ యోగితా రాణా, పాఠశాల విద్యా డైరెక్టర్ ఈవీ నర్సింహారెడ్డి, అదనపు డైరె క్టర్ లింగయ్య, ఓపెన్ స్కూల్స్ డైరెక్టర్ శ్రీహరితో విద్యాసంస్కరణలను సమీక్షించి మాట్లాడారు. రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మించి, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. వచ్చే రెండు మూడేళ్లలో విద్యావిధానంలో సమూల మార్పులు రావాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం సర్కార్ విద్యపై ఎంతో ఖర్చు పెడుతున్నదని, అయినప్పటికీ ఆశించిన ఫలితాలు కనిపించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యాశాఖ అధికారులు త్వరలో ఢిల్లీలోని ప్రభుత్వ స్కూళ్లనూ సందర్శించి రావాలని, అక్కడ అమలవుతున్న మెరుగైన విధానాలను రాష్ట్రంలో అమలు చేయాలని సూచించారు. చిన్నప్పటి నుంచే విద్యా ర్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై అవగాహన కల్పించాలని, తద్వారా హైస్కూల్ స్థాయికి సరికే వారిలో మేధస్సు పెరుగుతుందన్నారు. అధికారులు భేషజాలకు పోకుండా కన్సల్టెంట్ల సేవలను తీసుకోవాలని, వారి ఆలోచనలు వాస్తవికంగా ఉంటాయని తెలిపారు. ఒకప్పుడు జిల్లాస్థాయిలో డీఈవోలు, ఎంఈవోలు తరచూ స్కూళ్లను తనిఖీ చేసేవారని, ఇప్పుడు అలా జరగడం లేదని, డీఈవోలు, ఎంఈవోలు తమ సొంత పనులు చేసుకుంటున్నారని చురకలంటించారు. ఒకప్పుడు స్కూళ్ల లో వక్తృత్వ, వ్యాసరచన పోటీలు జరిగేవని, విద్యార్థులను పిక్నిక్‌లకు తీసుకెళ్లేవారని, రాను రాను ఆ సంస్కృతి కనుమరుగైపోతుందని అసంతృప్తి వ్యక్తం చేశారు.

# వ్యాపార విస్తరణలో సింగరేణి దూకుడు

రాజస్థాన్ విద్యుత్ ఉత్పాదన్ నిగమ్‌తో సంయుక్తంగా ప్లాంట్ల నిర్మాణం

3,100 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తికి ప్రణాళిక

74: 26 నిష్పత్తిలో పెట్టుబడులు

రాజస్థాన్ సీఎం, తెలంగాణ డిప్యూటీ సీఎం సమక్షంలో ఒప్పందాలు



**హైదరాబాద్, మార్చి 3:** బొగ్గు ఉత్పత్తిలో దేశంలోనే రారాజుగా వెలుగొందుతున్న సింగరేణి వ్యాపార విస్తరణలో మరింత దూకుడు ప్రదర్శిస్తున్నది. తాజాగా మరో ముందడుగు వేసింది. 3,100 మెగావాట్ల సోలార్, థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు సై.. అంటూ రాజస్థాన్ ప్రభుత్వం ఒప్పందం చేసుకున్నది. సోమవారం ఈ మేరకు జైపూర్‌లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ, తెలంగాణ డిప్యూ టీ సీఎం మల్లు భట్టివిక్రమార్క సమక్షంలో సింగరేణి, రాజస్థాన్ విద్యుత్ ఉత్పాదన్ నిగమ్ లిమిటెడ్ (ఆర్వీయూఎన్ఎల్) సంస్థలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఒప్పందం చారిత్రక ఘట్టమని డిప్యూటీ సీఎం భట్టి అభివర్ణించారు. రాజస్థాన్ సోలార్ విద్యుత్తు ఉత్పత్తికి కేరాఫ్ అని, అలాంటి రాష్ట్రంతో సింగరేణి ఒప్పందం కుదుర్చుకోవడం ఆనందాన్నిచ్చిందని వెల్లడించారు. ఈ సందర్భం గా రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మ మాట్లాడుతూ.. ఇప్పటివరకు తమ రాష్ట్రం విద్యుత్తు శాఖ, కోల్ ఇండియా అనుబంధ సంస్థలతో మాత్రమే విద్యుత్ ఒప్పందాలు చేసుకున్నదని, ఇప్పుడు దక్షిణాదిలో అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ అయిన సింగరేణితో ఒప్పందాలు కుదుర్చుకోవడం ఆనందాన్నిచ్చిందన్నారు. రానున్న కాలంలో సింగరేణి సంస్థతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో రాజస్థాన్ ఇంధన శాఖ అడిషనల్ చీఫ్ సెక్రటరీ అలోక్, తెలంగాణ ఇంధనశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్‌కుమార్ సుల్తానియా, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణభాస్కర్, సింగరేణి సీఎండీ ఎన్.బలరాం, డైరెక్టర్ డి.సత్యనారాయణరావు పాల్గొన్నారు.





# కరీంనగర్‌లో కొమురయ్య..
# నల్లగొండలో శ్రీపాల్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీచేసిన మల్క కొమురయ్య మొదటి ప్రాధాన్య ఓటుతోనే 51 శాతాన్ని అధిగమించడంతో ఎన్నికల కమిషన్ ఆయన గెలిచినట్లు ప్రకటించింది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం 25,041 ఓట్లు పోలయ్యాయి. వాటిలో 24,144 ఓట్లు చెల్లుబాటు కాగా, 897 ఓట్లు చెల్లలేదు. మొదటి ప్రాధాన్యత ఓటుతో విజయం సాధించాలంటే 12,073 ఓట్లు సాధించాల్సి ఉండగా, బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య 12,959 ఓట్లు సాధించి విజయం సాధించారు. వంగ మహేంద ర్‌రెడ్డి 7,182 ఓట్లు, అశోక్ కుమార్ 2,621ఓట్లు, కూర రఘోత్తంరెడ్డి 428 ఓట్లు సాధించారు. మొదటి ప్రాధాన్యతతో 51 శాతం దాటిన మల్క కొమురయ్యను కౌంటింగ్ కేంద్రం వద్ద బీజేపీ నేతలు అభినందించారు. ఆయన ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుంచి సోమవారం రాత్రి గెలుపు పత్రాన్ని స్వీకరించారు. మల్క కొమురయ్య విజయం సాధించడంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అభినందనలు తెలిపారు. పట్టభద్రుల నియోజక వర్గంలో కూడా బీజేపీ అభ్యర్థి గెలవబోతున్నట్లు ఆయన జోస్యం చెప్పారు.

**నేటి ఉదయం నుంచి పట్టభద్రుల ఓట్ల లెక్కింపు..**

ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల కౌంటింగ్ ప్రక్రియ సోమవారం ప్రారంభమైనప్పటికీ పట్టభద్రుల స్థానానికి పోలైన ఓట్ల సంఖ్య, పోటీ చేసిన అభ్యర్థుల సంఖ్య అధికంగా ఉండటంతో మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభించడం ఆలస్యమైంది. రాత్రి 10 గంటల వరకు లక్షా 50 వేల ఓట్లకు సంబంధించి చెల్లని ఓట్లను గుర్తించే ప్రక్రియ కొనసాగింది. దాదాపు 10 వేల ఓట్ల వరకు చెల్లలేదు. ఇంకా లక్ష చెల్లని, చెల్లిన ఓట్ల గుర్తింపు అర్ధరాత్రి వరకు కొనసాగింది. మంగళవారం తెల్లవారుజామున మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించిన 21 టేబుళ్లలో లెక్కింపు ప్రక్రియ కొనసాగిస్తున్నారు. మూడు షిఫ్టు ల్లో ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి కౌంటింగ్ కేంద్రం వద్ద నిరంతరం పర్యవేక్షించారు. మూడంచెల భద్రత వ్యవస్థ మధ్య కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. పట్టభద్రుల తుది ఫలితం వెలువడేసరికి మరొక రోజు పట్టే అవకాశం ఉంది.

**నర్సిరెడ్డి గట్టిపోటీ ఇచ్చినా శ్రీపాల్‌రెడ్డిదే విజయం**

నల్లగొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పీఆర్టీయూ అభ్యర్థి పింగళి శ్రీపాల్‌రెడ్డి ఘన విజయం సాధించారు. రెండో ప్రాధాన్య ఓట్లతో ఆయన గెలుపొందారు. యూటీఎఫ్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి నుంచి ఆయనకు గట్టిపోటీ ఎదురైంది. టీపీఆర్టీయూ అభ్యర్థి హర్షవర్ధన్‌రెడ్డి, స్వతంత్ర అభ్యర్థి పూల రవీందర్, బీజేపీ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డి వరుసగా ఆ తర్వాతి స్థానాల్లో నిలిచారు. 18వ రౌండ్‌లో స్వతంత్ర అభ్యర్థి పూల రవీందర్ ఎలిమినేషన్ కావడంతో ఆయనకు వచ్చిన ఓట్లను శ్రీపాల్‌రెడ్డి, అలుగుబెల్లి నర్సిరెడ్డికి సమానంగా కేటాయించగా శ్రీపాల్‌రెడ్డి గెలుపు కోటాను చేరుకు న్నారు. ఉదయం నల్లగొండ పాలిటెక్నిక్ కళాశాల సమీపంలోని వేర్‌హౌస్ గోదాంలో కౌంటింగ్ ప్రా రంభమైంది. సాయంత్రం 5 గంటల వరకు అభ్య ర్థుల వారీగా తొలి ప్రాధాన్యత ఓట్లు లెక్కించగా ఎవరికీ గెలుపు కోటాకు కావాల్సిన ఓట్లు రాలేదు. ఎన్నికల్లో మొత్తం 24,135 ఓట్ల పోలయ్యాయి. వీటిలో 494 ఓట్లు చెల్లకుండా పోయాయి. మిగిలిన 23,641 ఓట్లలో (50 శాతం-ప్లస్ ఒకటి) 11,822 ఓట్లను గెలుపుకోటాగా నిర్ణయించారు. తొలి ప్రాధాన్యత ఓట్లలో పీఆర్టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డికి 6,035, యూటీఎఫ్ అభ్యర్థి నర్సిరెడ్డికి 4,820, టీపీఆర్టీయూ అభ్యర్థి హర్షవర్ధన్‌రెడ్డికి 4,437, స్వతంత్ర అభ్యర్థి పూల రవీందర్‌కు 3,115, బీజేపీ అభ్యర్థి సరోత్తంరెడ్డికి 2,289 వచ్చాయి. ఎవరూ గెలుపు కోటాకు కావాల్సిన ఓట్లు సాధించలేకపోవడంతో రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు అనివార్యమైంది. అభ్యర్థులు సాధించిన మొదటి ప్రాధాన్యత ఓట్ల సంఖ్య కు అనుగుణంగా ఆరోహణ క్రమంలో జాబితా సిద్ధం చేసి తక్కువగా ఓట్లతో చివరి స్థానంలో నిలిచిన వారిని వ రుసగా ఎలిమినేట్ చేశారు. 18వ రౌండ్‌లో పూల రవీందర్ ఎలిమినేట్ కావడంతో ఆయనకు వచ్చిన రెండో ప్రాధా న్య ఓట్లను పోటీలో నిలిచిన పీఆర్టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి, యూటీఎఫ్ అభ్యర్థి నర్సిరెడ్డికి పంచగా శ్రీపాల్‌రెడ్డి గెలుపుకోటా అధిగమించి విజేతగా నిలిచారు.

# మా వాటా తేల్చండి!

(మొదటి పేజీ తరువాయి)

ప్రయోజనాలు కాపాడాలని కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశా రు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయా వివరాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలియ జేశారు. కృష్ణా పరీవాహక ప్రాంతం తెలంగాణలో ఎక్కువగా ఉన్నప్పటికీ కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) పక్షపాతంగా ఆంధ్రప్రదేశ్‌కు 66 శాతం, తెలంగాణకు 34 శాతం నీటి కేటాయింపులు చేసిందని కేంద్రమంత్రికి సీఎం వివరించారు. ఏళ్లుగా తాము నష్టపో తున్నామని, ఈ ఏడాది సైతం ఆంధ్రప్రదేశ్ తమకు కేటాయించిన మొత్తానికి మించి నీరు తరలించుకుపో యిందన్నారు. ఇక ముందు తమ వాటాకు మించి కృష్ణా నది నీటిని ఏపీ తరలించుకొని పోకుండా చూడాలన్నారు. కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టుల నుంచి నీటి విడుదలకు సంబంధించి వెంటనే టెలీమెట్రీ యంత్రాలు ఏర్పాటు చేయాలని, అవసరమైతే అందుకయ్యే మొత్తాన్ని తామే భరి స్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రికి తెలియ జేశారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 2022లోనే డీపీఆర్ సమర్పించినా అనుమతుల్లో ఆలస్యం చేస్తున్నారని చెప్పారు. అదే సమయంలో న్యాయస్థానాల పరిధిలోని అప్పర్ భద్రకు మాత్రం అనుమతులు ఇచ్చార న్నారు. సీతారామ ఎత్తిపోతల, సమ్మక్క సాగర్ బ్యారేజీల కు మాత్రం అనుమతులు ఇవ్వలేదన్నారు. ఈ మూడు ప్రాజెక్టులకు కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ), సాంకేతిక సలహా మండలి (టీఏసీ) నుంచి అవసరమైన అనుమతులు ఇప్పించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు.

**అనుమతులు లేకుండానే బనకచర్లకు రూపకల్పన**

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం నిబంధనలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరిబనకచర్ల అనుసంధాన పథకానికి రూపకల్పన చేసిందని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్‌రెడ్డి తెలియజేశారు. ఈ పథకానికి సంబంధించి ఏపీ ప్రభుత్వం కేంద్ర జలసంఘం, గోదావరి నది యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ), కేఆర్ఎంబీల నుంచి ఎటువంటి అనుమతి పొందలేదన్నారు. గోదావరిపై తాము చేపట్టిన సీతారామ ఎత్తిపోతల, సమ్మక్కసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటివరకు అనుమతు లు ఇవ్వలేదన్నారు.



గోదావరి నదిలో తెలంగాణకు సంబంధించి నికర జలాల వాటాలు తేల్చాలని, గోదావరిపై తెలంగాణ చేపడుతున్న ప్రాజెక్టులకు వెంటనే అనుమతులు ఇవ్వాలని కేంద్రమంత్రిని సీఎం కోరారు. అలా చేయకపోతే ఆయకట్టు స్థిరీకరణ పేరుతో తాము నష్టపోతామని, కృష్ణా డెల్టా ఆయకట్టును చూపి కృష్ణా జలాల్లో తెలంగాణకు నష్టం చేశారని ఆయన గుర్తుచేశారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉన్న అపెక్స్ కౌన్సిల్‌లోనూ ఏపీ గోదావరిబనకచర్ల ప్రాజెక్టు ఎటువంటి చర్చ జరగలేదని కేంద్రమంత్రికి సీఎం వివరించారు. పాలమూరు- -రంగారెడ్డి, సీతారామ ఎత్తిపోతల, మోడికుంట వాగు, చనా ఖా కొరటా బ్యారేజీ (డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్), చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర) ఎత్తిపోతల పథకాలకు సత్వర సాగునీటి ప్రయోజన పథకం (ఏఐబీపీ).. పీఎంఆర్‌పీ 2024 కింద తగిన ఆర్థిక సాయం అందజేయాలని జల్‌శక్తి మంత్రి సీఆర్‌పాటిల్‌కు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. సాగు నీటి ప్రాజెక్టులకు ఆర్థిక సహా యం అందజేసేందుకు మౌలిక వసతుల అభివృద్ధి కింద 50 సంవత్సరాలు పాటు వడ్డీలేని రుణాలు తెలంగాణకు ఇవ్వాలని అభ్యర్థించారు. ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టుకు సంబంధించి తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం చేపడతామని, ముంపునకు సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతులు ఇప్పించాలని కోరారు. సమావేశంలో నల్గొండ ఎంపీ రఘువీర్‌రెడ్డి, సీఎం కార్యదర్శి మాణిక్‌రాజ్, రాష్ట్ర నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్‌జీవన్‌పాటిల్, రాష్ట్ర నీటి పారుదల శాఖ ఈఎన్సీ విజయ్ భాస్కర్ రెడ్డి, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

# మరో ఎమ్మెల్సీ సమరం!

ఎమ్మెల్యే కోటాలోని ఎమ్మెల్సీ స్థానాలకు నగారా

నోటిఫికేషన్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం

ఈ నెల10వ తేదీ వరకు నామినేషన్ల ప్రక్రియ

11న నామినేషన్ల పరిశీలన.. 13న ఉపసంహరణ

20న పోలింగ్.. అదేరోజు సాయంత్రం కౌంటింగ్

**హైదరాబాద్, మార్చి 3:** తెలంగాణలో మరో ఎన్నికల సమ రానికి నగారా మోగింది. ఎమ్మెల్యే కోటాలోని ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. బీఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్సీలు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాశ్‌రెడ్డితో పాటు కాంగ్రెస్‌లో చేరిన యెగ్గె మల్లేశం, ఎంఐఎం ఎమ్మెల్సీ మీర్జా రియాజుల్ హాసన్ పదవీకాలం ఈ నెల 29తో ముగియనున్నది. ఈ ఐదుగురి స్థానంలో కొత్తవారిని ఎన్నుకునేందుకు సోమవారం నుంచి ఈ నెల 10వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. 11న నామినేషన్ల పరిశీలన, 13న నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. 20న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. అదేరోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ కూడా జరగనున్నది.

# సీఎంను మార్చేందుకే మీనాక్షి రాక

డిసెంబర్‌లోపు సీఎం మార్పు ఖాయం

సీఎం సీటుపై డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు ఉత్తమ్, పొంగులేటి కన్ను

బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి



**హైదరాబాద్, మార్చి 3:** సీఎం రేవంత్‌ను మార్చేందుకే ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ బృందం నుంచి మీనాక్షి నటరాజన్ తెలంగాణ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా రంగంలోకి దిగారని, ఇన్‌చార్జ్ మారిన తరుణంలో ఇక మారబోయేది ముఖ్యమంత్రే నని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి జోస్యం చెప్పారు. డిసెంబర్‌లోపు మరొకరు సీఎం కానున్నారన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో సోమవారం ఆయన మీడియా తో చిట్‌చాట్ నిర్వహించారు. మంత్రివర్గం మధ్య కలహాలు తారస్థాయిలో ఉన్నాయని, మంత్రుల మధ్య నాలుగు స్తంభా లాట నడుస్తుందన్నారు. మంత్రులందరూ ఎవరికి వారే యమునా తీరే.. అన్నట్లు వ్యవహరిస్తున్నారని దుయ్య బట్టారు. సీఎంను కనీసం ఒక్క మంత్రైనా ఖాతరు చేయడం లేదని ఎద్దేవా చేశారు. కొందరు మంత్రులు ఇప్పటికే సీఎం సీటుపైన కన్నేశారని, వారం తా కావాలనే పనిచేయకుండా ఉంటున్నారని ఆరోపించారు. మంత్రులు పని చేయనీ యడంలేదని పార్టీ పెద్దలకు చెప్పిన ఒకే ఒక సీఎం రేవంత్‌రెడ్డి మాత్రమేనన్నారు. ఇప్పటికే సీఎం సీటుపై డిప్యూటీ సీఎం భట్టివిక్ర మార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కన్ను ఉందన్నారు. ఆ ముగ్గురూ సీఎంకు సహకరించడం లేదన్నారు. ఎస్ఎల్బీసీ ప్రమాదం జరిగిన ఎనిమిది రోజుల వరకూ సీఎంను ప్రమాద స్థలి కి రానీయకపోవడమే అందుకు నిదర్శనమని వ్యాఖ్యా నిం చారు. సీఎంకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎక్కడికక్కడ చెక్ పెడుతున్నా రని, ఇక్కడి అంశాలను ఢిల్లీకి చెరవేస్తున్నారని ఆ పార్టీ వర్గాలే చర్చించుకుంటున్నాయ ని అన్నారు. పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ మార్పులోనూ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హస్తం ఉందని అంచనా వేశారు. సీఎం రేవంత్ గత కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీకి నజరానాలు ఇచ్చి నెట్టుకువచ్చారని, మీనాక్షి రంగంలోకి దిగాక సీఎంకు ఏం చేయాలో తెలియని పరిస్థితి నెలకొన్నదని ఎద్దేవా చేశారు. భట్టి, ఉత్తమ్, పొంగులేటి నిర్వహిస్తున్న శాఖల్లో పెద్దఎత్తున అవినీతి జరుగుతోందని ఆరోపిం చారు. దేశంలో గానీ, మొత్తం రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా పొంగులేటి ట్యాక్స్ వసూలవుతున్నదని, ఆ పర్సంటేజీ 50 శాతం వరకు వెళ్లిందని ఆ పార్టీ వర్గాలు బహిరంగంగా మాట్లాడుకుం టున్నాయన్నారు. సీ ఎం ప్రమేయం లేకుండానే అందులో కొంత ఢిల్లీ పెద్దలకు వెళ్తుందని ఆరోపించారు.

# ఆహారం విభజిస్తుంది, ఏకం చేస్తుంది

## ఆతిథ్య ఉపన్యాసంలో పేర్కొన్న న్యూఢిల్లీలోని జేఎన్ యూ ప్రొఫెసర్ మహాలక్ష్మి



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: ఆహారం కేవలం జీవనోపాధి కంటే చాలా ఎక్కువ అని, అది మధ్యవర్తిత్వం చేస్తుంది, విభజిస్తుంది, ఏకం చేస్తుంది, సహజీవనాన్ని అనుమతిస్తుందని న్యూఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలోని చరిత్ర అధ్యయన కేంద్రం ప్రొఫెసర్ ఆర్. మహాలక్ష్మి పేర్కొన్నారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఆధ్వర్యంలో 'అన్నం బ్రహ్మోపస్థే' అనే అంశంపై సోమవారం ఆమె ఆతిథ్య ఉపన్యాసం చేశారు. డాక్టర్ మహాలక్ష్మి ఉపన్యాసం ఆహారం యొక్క అందమైన చరిత్రను లోతుగా పరిశీలించడమే గాక, అంతరాలు, లింగం, సామాజిక-సాంస్కృతిక గతిశీలతతో సింహావలోకం చేసింది. తమిళం, సంస్కృతం, పాళీ భాషల మూలాల నుంచి సేకరించిన ఆధారాల ద్వారా, ఆహారాన్ని ఎలా సేకరిస్తారు, ఎవరికి అందుబాటులో ఉంటుంది, అది సంస్కృతి, గుర్తింపునకు రూపొందించే లోతైన మార్గాలను పరిశీలించింది.

వంటకాలలో ప్రాంతీయ వైవిధ్యాలు, కొనసాగింపు.. రెండింటినీ ప్రతిబింబిస్తాయని, విభిన్నమైన తయారీ, వినియోగం శైలులు కాలక్రమేణా అభివృద్ధి చెందుతాయని ప్రొఫెసర్ మహాలక్ష్మి పేర్కొన్నారు. ఆహార సంప్రదాయాలు స్థిరమైనవి, మారవు అనే భావనకు విరుద్ధంగా, భారత ఉపఖండం లోపల, వెలుపల బాహ్య పరస్పర చర్యల ద్వారా పాక శాస్త్ర పద్ధతులు నిరంతరం ఎలా ప్రభావితమవుతాయో ఆమె వివరించారు. ఆహారం యొక్క లోతైన సంకేత, తాత్విక కోణాలను ప్రొఫెసర్ మహాలక్ష్మి ప్రస్తావిస్తూ, సంక్లిష్టమైన తాత్విక ఆలోచనలకు ఆహారాన్ని ఎలా సారూప్యంగా ఉపయోగించారో వివరించడానికి ఆమె వేదాలు, ఉపనిషత్తులు, నాట్యశాస్త్రం వంటి గ్రంథాలను ప్రస్తావించారు. భరతముని నాట్యశాస్త్రాన్ని ఉటంకిస్తూ, రుచి అనేది కేవలం ఇంద్రియ అనుభవం మాత్రమే కాదు, భావోద్వేగాలు, అర్థాల యొక్క సూక్ష్మమైన పరస్పర చర్య అని ఆమె సూత్రీకరించారు.

మానసోల్లాస, యాజ్ఞవల్క్య స్మృతి వంటి గ్రంథాలను ఉటంకిస్తూ, ప్రొఫెసర్ మహాలక్ష్మి పురాతన భారతీయ వంటకాలు, ఆచార ఆహార పద్ధతులపై లోతైన అవగాహన కల్పించారు. వివిధ మాంసాలతో వండిన బియ్యం, ఆహార తయారీకి లోతైన ఆచార ప్రాముఖ్యత కలిగిన అశ్వమేధ వంటి ఆచారాలను ఆమె వివరించారు. ఆహారం యొక్క అభివృద్ధి చెందుతున్న అవగాహనలను, ముఖ్యంగా ఆధునిక యుగంలో, ఆహారం విరివిగా లభించడం, పెరుగుతున్న అసమానతలు, వినియోగ పద్ధతుల చుట్టూ ఉన్న సంఘర్షణలతో కలిసి ఉంటుందని ప్రొఫెసర్ మహాలక్ష్మి తన ముగింపు వ్యాఖ్యలలో పేర్కొన్నారు. చరిత్రకారులుగా, గతాన్ని అర్థం చేసుకోవడానికి మాత్రమే కాకుండా, వర్తమానం, భవిష్యత్తు గురించిన కథనాలను రూపొందించడానికి కూడా ఆహార చరిత్ర యొక్క విభిన్న కథనాలను ముందుకు తీసుకురావడం అత్యవసరమని ప్రొఫెసర్ మహాలక్ష్మి నొక్కి చెప్పారు.



## ముస్లిం ప్రజలకి సహరి కార్యక్రమం

### కార్పొరేటర్ బాబా ఫాసిఉద్దీన్

జూబ్లీహిల్స్ మార్చ్ 3 (వాయిస్ టుడే) రంజాన్ నెలనడుస్తున్న సందర్భంగ సహేరీ కార్యక్రమం సోమవారం 2వ రోజు ఎన్ఆర్ఆర్ పురం సైట్-1 వద్ద గల కమాన్ సమీపంలో, మోహమ్మద్ బాబా ఫసియుద్దీన్, బోరబండ డివిజన్ కార్పొరేటర్ మరియు జిహెచ్ఎంసి మాజీ ఉప మేయర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సహేరి కార్యక్రమం గత దశాబ్దకాలంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కులమతాలకు అతితంగా హిందు సహోదరులు పాల్గొని బోజనాలు వడ్డించడం జరుగుతున్నది అని తనకెంతో ఆనందాన్ని అనిపిస్తుందని బాబా ఫసియుద్దిన్ అన్నారు. ఈ సెహరి కార్యక్రమంలో రోజుకు 1000 మంది వరకు వచ్చి భోజనం చేయడం జరుగుతుంది.. ప్రతిరోజు వెరైటీ భోజనాలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాసుల మహేష్ గౌడ్, షెక్ వలి, కృష్ణ, జీవన్ నాయక్ తదితరులు పాల్గోన్నారు.




## గ్రంథాలయాన్నీ ప్రారంభించిన మల్కాజ్ గిరి ఎంపీ ఈటల, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- హబ్సీగూడ డివిజన్ పరిధిలోని స్ట్రీట్ నంబర్ 8 లో గల గిరిజన బస్తి లో సి ఎస్ ఆర్ ఫండ్స్ తో ఏర్పాటు చేసిన నూతన గ్రంథాలయాన్ని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ తో కలిసి ప్రారంభించారు. సామాజిక విజ్ఞాన కేంద్రాలుగా,ప్రజలకు మేలుకోలిపె జాగృతజ్యోతులుగా సమాజానికి మార్గదర్శకాన్ని,విజ్ఞానాన్ని ఇచ్చే పుస్తకాలను పొందుపరిచే గ్రంథాలయాలు దేవాలయాలతో సమానమన్నారు.మారుతున్న కాలంతో పాటు గ్రంథాలయాలను అధునీకరించాలని గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేయాలని ఆయన సూచించారు. అలాగే ప్రభుత్వ కమ్యూనిటీ హాల్ లో లీడర్స్ స్కూల్ ఏర్పాటు చేసి అలాగే అక్కడ ప్రవేట్ వ్యక్తులు కూడా వుంటున్నారని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఎంపీ ఈటల రాజేందర్ ముందు తెలుపగా ఎంపీ ఈటల రాజేందర్ వారిని వెంటనే కాళీ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చేతన హరీష్, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, నవీన్, దినేష్ ,వీరేందర్ గణేష్, కిషోర్, శ్రీనివాస్,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప్పల్ డివిజన్ కు భారీగా నిధులు రూ.99లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం

### ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి

### కాలనీల వాసులకు ప్రొసీడింగ్స్ అందచేసిన మందుముల పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ డివిజన్ కు మరో సారి భారీగా నిధులను రాబట్టినట్టుగా ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.జీహెచ్ఎంసీ లోనే ఉప్పల్ డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టుగా చెప్పారు.ఉప్పల్ డివిజన్ లోని రామంతాపూర్ టీవీ కాలనీ, శ్రీరమణపురం కాలనీలో సీసీ రోడ్డు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.శ్రీరమణపురం ,టీవీకాలనీలలో సీసీ రోడ్ల మరామ్మతులకు రూ.99లక్షలనిధులు మంజూరు చేయించి రెండు కాలనీ ల అసోసియేషన్ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను పరమేశ్వర్ రెడ్డి ఆయా కాలనీవాసులకు అంద చేశారు. ఈ కార్యక్రమంలో టీవీ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు సత్తి రెడ్డి,శ్రీరమణపురం అధ్యక్షులు యాదగిరి,లూకాస్,రాఘవేందర్ ,భవాని,రాఘవీర్,ఇందుమతి ,కవిత ,కె న్ చారి ,ఉమా మహేశ్వర్ రావు ,సంతోష్,లుద్ రెడ్డి ,పాండు,అదంకి యాదగిరి ,పూస శ్రీనివాస్ ,రాజు ,సాయి బాబా ,ఏ శ్రీనివాస్ ,లింగ స్వామి యాదవ్ పాల్గొన్నారు.



## దావత్ ఏ ఇఫ్తారు...

జూబ్లీహిల్స్ 3 మార్చ్ (వాయిస్ టుడే ): బోరబండ స్వరాజ్ నగర్ బస్తి అధ్యక్షుడు అబ్దుల్ రజి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ డిప్యూటీ మేయర్ బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్..తలారి అనిల్ (ఏరియా సభ కమిటీ మెంబెర్) ....మొహమ్మద్ రాజ్జాక్.(బస్తి వైస్ ప్రెసిడెంట్ సోహెల్.). బాబర్.. సుల్తాన్. అజమాత్.. హ రుణ్ ఇంటియాజ్.. శాలి.. పాల్గున్నారు.



## కమ్యూనిటీ హాల్ భూమిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్, వాయిస్ టుడే: ఎల్బీనగర్ నియోజకవర్గం, మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని బాలాజినగర్ కాలనీ ఫేజ్ -2లో సోమవారం జరిగిన నూతన కమ్యూనిటీ హాల్ భూమిపూజ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. కాలనీలోని అసంపూర్తిగా ఉన్న భూగర్భ డ్రైనేజ్ , సీసీ రోడ్ల నిర్మాణం గూర్చి కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించి, దశలవారీగా అభివృద్ధి పనులు చేపడతామన్నారు. నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కారిస్తున్నామన్నారు. కాలనీలోని పార్క్ ను అతి త్వరలో అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ పార్టీ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, నాయకులు జగదీష్ యాదవ్, టంగుటూరి నాగరాజు, జక్కిడి రఘువీర్ రెడ్డి, రుద్ర యాదగిరి,జగదీష్ గౌడ్,ఆనంద్ యాదవ్, కె.కె ఎల్ గౌడ్,అనిల్ కుమార్,వెంకట్ కాలనీవాసులు నాగార్జున రెడ్డి, జానయ్య గౌడ్, రాజు గౌడ్, జైపాల్ రెడ్డి, సాయి, కొండల్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ

శేరిలింగంపల్లి, మార్చ్ 3(వాయిస్ టుడే): శేరిలింగంపల్లి జోన్ వ్యాప్తంగా సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగింది. జోనల్ కార్యాలయం తోపాటు శేరిలింగంపల్లి ,చందానగర్ ,యూసుఫ్ గూడా ,పటాన్చెరువు సర్కిల్లలో అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కాగా మొత్తం 22 వినతులు అధికారులకు అందాయి .ఇందులో జోనల్ కార్యాలయంలో 3, శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 12, యూసఫ్ గూడ సర్కిల్ కార్యాలయంలో 4 ,చందానగర్ సర్కిల్ కార్యాలయంలో 3 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక, పన్ను విభాగం, ఇంజనీరింగ్ కు సంబంధించి సమస్యలను ప్రజలు వినతిపత్రం రూపంలో అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .అత్యంత ప్రాధాన్యతగా భావించి క్షేత్రస్థాయి పరిశీలనలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు నివేదించాలని జోనల్ కమిషనర్ సూచించారు. చందానగర్ సర్కిల్ కార్యాలయంలో డిసి మోహన్ రెడ్డి ఆయా విభాగాల అధికారులతో ప్రజావాణిలో వినతులను స్వీకరించారు.



## మెరుగైన వసతుల కల్పనే ధ్యేయం

### కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ..

శేరిలింగంపల్లి, మార్చ్ 3(వాయిస్ టుడే): మియాపూర్ డివిజన్ లో మెరుగైన వసతుల కల్పనే ధ్యేయంగా కృషిచేస్తున్నామని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. సోమవారం మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీల గార్డెన్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి సిసి రోడ్డు నిర్మాణ పనులను జిహెచ్ఎంసి అధికారులు, కాలనీ వాసులతో కలసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. మియాపూర్ డివిజన్ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూనే డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ సంతోష్, వర్క్ ఇన్స్పెక్టర్ నవీన్,స్థానిక నాయకులు సంతోష్, నరేష్ నాయక్,ఫణి కుమార్,గోపాల్,జశ్వంత్, నాగేశ్వరావు, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## మామిడి రైతుల సమస్యల పరిష్కారానికి కృషి: చిలుక మధు



ఎల్బీనగర్, వాయిస్ టుడే: రాబోయే మామిడికాయల సీజన్ లో రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. బాటసింగారం పండ్ల మార్కెట్ లో మామిడి దిగుమతులు వస్తున్న నేపథ్యంలో సోమవారం కార్యాలయం ఆవరణలో మామిడి వ్యాపారస్తులు, సంబంధిత అధికారులు, మార్కెట్ సిబ్బంది, పాలకవర్గ సభ్యులతో కలిసి సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడి కాయల వ్యాపారులు సీజన్ లో ఎదుర్కొంటున్న సమస్యలను, సలహాలను తెలియచేయడం జరిగిందని తెలిపారు. రైతులు వ్యాపారుల నుండి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దేశంలోనే అతిపెద్ద మామిడి కాయల దిగుమతులు ఎగుమతులు బాటసింగారం పండ్ల మార్కెట్ లో జరుగుతున్నాయని, ఈ సంవత్సరం ఎటువంటి సమస్యలు లేకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. కనీస వసతులు కలిపిస్తామని, రైతులకు విశ్రాంతి, వైద్య సేవలు, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్, వంటి విషయాలలో జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు. ఎప్పుడు లేని విధంగా ముందస్తు జాగ్రత్తలు చేపడతామని అన్నారు. గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ఒక కుటుంబంలా ఉండి ఎక్కడ సమస్య ఉన్న దగ్గరుండి పరిష్కరిస్తామని అన్నారు. అధిక కమీషన్లు వసూలు చేస్తే మార్కెట్ లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్మెట్ సీఐ అంజిరెడ్డి, ట్రాఫిక్ సీఐ గట్టుమల్లు, ఫైర్ స్టేషన్ సీఐ యాదగిరి, మార్కెట్ వైస్ చైర్మన్ సీహెచ్.భాస్కరాచారి, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ సభ్యులు బండి మధుసూదన్ రావు, రఘుపతి రెడ్డి, పన్యాల జైపాల్ రెడ్డి, అంజయ్య, లక్ష్మి, నరసింహ, గోవర్ధన్ రెడ్డి, నవరాజ్, గణేశ్ నాయక్, మచ్చేందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు గుప్తా, ఇబ్రహీం, మార్కెట్ కమిటీ అధికారులు, వ్యాపారులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బోరబండ నూతన ఇన్స్పెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన మల్కాపురం సురేందర్



జూబ్లీహిల్స్...మార్చ్ 03 (వాయిస్ టుడే ) బోరబండ చార్మినార్ ట్రాఫిక్ సి.ఐ గా నిధులు నిర్వహిస్తున్న మల్కాపురం సురేందర్ ఇటీవలె ట్రాన్స్ఫర్ రావడంతో బోరబండ పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించారు.. వారు 2004 బ్యాచ్ కు చెందిన సీఐ మల్కాపురం సురేందర్.. . సోమవారం ఆయన విధుల్లో చేరారు.ఈ నేపథ్యంలో స్థానిక ప్రజలు స్వాగతం పలికారు.అనంతరం సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# హైదరాబాద్‌ను దేశ రెండో రాజధానిగా ఏర్పాటు చేయాలి

## ప్రకాష్ యశ్వంత్ అంబేద్కర్



సికింద్రాబాద్ మార్చ్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి): దేశ రక్షణ కోణంలో హైదరాబాద్ ను రెండో రాజధానిగా చేయాలని ప్రకాష్ యశ్వంత్ అంబేద్కర్ సూచించారు. సోమవారం రోజు బగ్ లింగంపల్లి, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో దేశ రెండో రాజధానిగా హైదరాబాద్ ను ఏర్పాటు చెయ్యాలి అనే అంశంపై సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రకాష్ యశ్వంత్ అంబేద్కర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, జస్టిస్ చంద్రకుమార్,ప్రొఫెసర్ వెంకటనారాయణ, రిటైర్డ్ ఐఆర్ఎస్ నరసమ్మ, అద్దంకి దయాకర్ లు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రకాష్ యశ్వంత్ అంబేద్కర్ మాట్లాడుతూ... దేశ రాజధాని ఢిల్లీ, పాకిస్తాన్ సరిహద్దు నుంచి కేవలం 300 కిలోమీటర్ల దూరం ఉందని, శత్రు దేశాలు రాజధాని కింత అంత దగ్గరగా ఉండటం దేశ రక్షణకు శ్రేయస్కరం కాదని అన్నారు. దేశ రక్షణ కోణంలో హైదరాబాద్ రెండో రాజధానిగా ఉండాలని అంబేద్కర్ బలంగా కోరే వారన్నారు. ఎప్పుడైతే దేశంలో కులం, మతం ఆధారంగా రాజకీయాలు ప్రారంభ మవుతాయో, అప్పుడు దేశంలో జాతీయ నాయకుడు అనే వారే ఉండరని అప్పట్లోనే అంబేద్కర్ చెప్పారన్నారు. ప్రజాస్వామ్యం పట్ల తనకు పూర్తిగా నమ్మకం ఉందని, భారతదేశం బలమైన ప్రజాస్వామ్య దేశంగా ఎదగాలంటే కుల మతాలకతీతంగా ఐక్యం కావాలన్నారు. ప్రాంతాల మధ్య ఉన్న అసమానతలు తొలగి పోవాలనీ, ఒకే భాష ఒకే రాష్ట్రం అనే సూత్రం పనికి రాదనీ, ఒక రాష్ట్రం ఒక భాష మాట్లాడే వారు ఉండాలన్నారు. ఒకే భాష మాట్లాడే వారందరినీ చారిత్ర ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా ఒకే రాష్ట్రంలోకి తీసుకొస్తే అసమానతలు పెరిగి అంతర్గత వైరుధ్యాలు పెరుగుతాయన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా బలపడనీయదని హెచ్చరించారు. అన్ని రాష్ట్రాలకు సమన్యాయం కల్పించే విధంగా ఉండాలన్నారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ... హైదరాబాద్ ను దేశ రెండవ రాజధాని గా అంగీకరించడం లో నేను వ్యతిరేకిని అన్నారు. ప్రజల సౌకర్యార్థం, సౌలభ్యం కోసం సుప్రీంకోర్టు బెంచి ని హైదరాబాద్లో ఏర్పాటు చేయాలన్నారు.

సుప్రీంకోర్టులో సుమారుగా లక్ష పైగా దక్షిణ భారతదేశ రాష్ట్రాలకు సంబంధించిన కేసులు పెండింగ్లో ఉన్నాయని కేసుల సత్వర పరిష్కారం కోసం సుప్రీంకోర్టు బెంచి ని హైదరాబాద్లో ఏర్పాటు చేయాలన్నారు. పార్లమెంటు శీతాకాల సమావేశాలు హైదరాబాదులో జరపాలని కోరారు. ఈ సమీక్ష సమావేశం ద్వారా హైదరాబాద్ రెండో రాజధానిగా ఉండాలని కొందరు ప్రముఖులు అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ రెండో రాజధాని అయితే తెలంగాణ ఆదాయం హైదరాబాద్ కు మాత్రమే చెందే విధంగా ఉండాలన్న అభిప్రాయాలు మరికొందరు ప్రముఖులు తెలిపారు.

అందుకు అనుగుణంగా పరిపాలన పరంగా ప్రజలందరి సౌలభ్యం కోసం తెలంగాణ ప్రజాప్రతినిధులు మేధావులు పలువురు విశ్లేషణల పరంగా తెలంగాణ ప్రాంతానికి నష్టం వాటిల్లకుండా, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి తోడ్పాటుకు అన్ని విధాలుగా సమన్యాయం ఉండేట్టు దేశ రెండో రాజధానిగా హైదరాబాద్ ఉండే విధంగా కృషి చేయాలన్నారు.



తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పాటి గ్రామంలో ఏర్పాటు చేసిన శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం, జాతర కార్యక్రమాలలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హాజరైన స్థానిక సీనియర్ నాయకులు, పుర ప్రముఖులు. కూర్మ యాదవ సంఘ సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు వివిధ సంఘాల యువకులు తదితరులు పాల్గొన్నారు. - (వాయిస్ టుడే న్యూస్) పటాన్ చేరు

## మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డిని పరామర్శించిన నీలం మధు



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : గుండెకు సంబంధించిన సమస్యతో శస్త్ర చికిత్స చేసుకున్న నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ని మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ పరామర్శించారు. సోమవారం ఉదయం హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లోని ఆయన నివాసంలో మదన్ రెడ్డి ని కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ రెండుసార్లు ఎమ్మెల్యేగా నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలకు నిస్వార్ధంగా సేవలందించిన మదన్ రెడ్డి ఆ ప్రజల ఆశీస్సులతో పాటు ఆ భగవంతుడి కృపా కటాక్షాలతో తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



## పాటి గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతరలో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పాటి గ్రామంలో ఘనంగా నిర్వహించిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణం జాతర లో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి జాతర ఉత్సవాలను వీక్షించారు. అనంతరం గ్రామస్తులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ కురుమ యాదవ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## జిన్నారం గ్రామంలో భక్తిశ్రద్ధలతో శ్రీ శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ

### మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాట శ్రీనివాస్ గౌడ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు ని జిన్నారం మండలం జిన్నారం గ్రామంలోని శ్రీ శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ మహోత్సవంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, హిందూ సంప్రదాయాలలో దేవతా విగ్రహ ప్రతిష్ఠ ఎంతో పవిత్రమైన కార్యక్రమం. గ్రామంలోని భక్తుల నమ్మకానికి, సామూహిక శక్తికి ఇది ప్రతీక. గ్రామాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి" అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుర ప్రముఖులు,గ్రామ పెద్దలు ప్రజలు మహిళలు వివిధ సంఘాల యువకులు తదితరులు పాల్గొన్నారు



### పాటి గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో

## అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి మల్లన్న జాతరను

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : పటాన్ చేరు నియోజకవర్గ తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పాటి గ్రామంలో కురుమసంఘం అధ్యక్షులు మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ జాతరకు ముఖ్య అతిథులుగా పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కాట శ్రీనివాస్ గౌడ్, ఇరువురు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు, అనంతరం ఇరువురు మాట్లాడుతూ పాటి గ్రామంలో 1988 నుండి ప్రతి సంవత్సరం మల్లన్న జాతరను ప్రజల సమక్షంలో అంగరంగ వైభవం నిర్వహిస్తాము,మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలతో ఊరేగింపుగా వచ్చి భ్రమరాంబిక మల్లికార్జున స్వామికి బోనాలు సమర్పించారు, పోతరాజుల నృత్యాలు, ఆటపాటలతో యువకుల సందడితో జాతర సంబరాలు అంబరాన్ని అంటాయి.శ్రీ బ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని భగవంతున్ని కోరుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కురుమ సంఘం సభ్యులు, వారి కుటుంబ సభ్యులు, ప్రజలు ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## పేద ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొనే గత కెసిఆర్ ప్రభుత్వం అద్భుతమైన పథకాలను ప్రవేశపెట్టింది

### తీగుల్ల పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, మార్చి 03 (వాయిస్ టుడే ప్రతినిది): పేద ప్రజల పిల్లల పెళ్ళిళ్ళ ఖర్చు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొనే గత కెసిఆర్ ప్రభుత్వం అద్భుతమైన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలను ప్రవేశపెట్టిందని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ముషీరాబాద్ మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం సోమవారం బౌద్ధనగర్ కమ్యూనిటీ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మరావు గౌడ్ పాల్గొని దాదాపు కోటి 79 లక్షల రూపాయల విలువజేసే 179 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కార్పొరేటర్లు, అధికారులతో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం పద్మారావు గౌడ్ మీడియాతో మాట్లాడుతూ... పేదలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వర ప్రసాదంగా నిలుస్తుందని అన్నారు. పలు అలవి కాని హామీలను ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ తో పాటు ప్రభుత్వ పథకాలకు ఎవరూ లంచాలు చెల్లించరాదని, సితాఫల్మండీ లోని తమ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ప్రజలకు ఉపకరించే కార్యక్రమాలను చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కంది శైలజ, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, రాసురి సునీత రమేష్, తాసిల్దార్ ప్రతాప్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికీ విద్య, వైద్యం, ఉపాధి కల్పించినప్పుడే దేశ భవితవ్యం పెరుగుతుంది

### హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ



సికింద్రాబాద్, మార్చ్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రతి ఒక్కరికీ విద్య, వైద్యం, ఉపాధి కల్పించినప్పుడే దేశ భవితవ్యం పెరుగుతుందనీ హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. సోమవారం రోజు కీర్తి.శే. బండారు వైష్ణవ్ జ్ఞాపకార్థం బండారు వైష్ణవ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కవాడీ గూడ లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ విద్యతోనే విద్యార్థులు రాణించగలుగు తారని, విద్యార్థి, యువకులకు విద్య, వైద్యం, నైపుణ్యత శిక్షణను ఇచ్చినట్లయితే వాళ్లు ప్రతి ఒక్క రంగంలో రాణిస్తారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యం, ఉపాధి రంగాలకు ఎక్కువ ప్రాధాన్యత నివ్వాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ బండరు విజయలక్ష్మి, మహంకాళి జిల్లా అధ్యక్షులు భరత్ గౌడ్,వెంకటేష్, శ్రీనివాస్ యాదవ్, రచన శ్రీ, పావని వినయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు బంగారు భవితకు బాటలు వేసుకోవాలి

### కాకా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యాసంస్థల యాజమాన్యం

సికింద్రాబాద్ మార్చి 03 (వాయిస్ టుడే ప్రతినిధి) : సుదీర్ఘకాలం పాటు పాఠశాల లో విద్యాబుద్ధులు క్రమశిక్షణ నేర్చుకొని తమ బంగారు భవితకు విద్యార్థులు బాటలు వేసుకోవాలని కాక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యాసంస్థల యాజమాన్యం సూచించింది. ఈ మేరకు బాగ్ లింగంపల్లిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ హై స్కూల్ ఫేర్వెల్ డే వేడుకలు స్కూల్ ఆవరణలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యా సంస్థల జాయింట్ సెక్రటరీ రమణకుమార్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకున్న విద్యార్థులు పాఠశాలను సహచరులను గురువులను విడిచి వెళ్లిపోవడం బాధగానే ఉన్నప్పటికీ ఇది నిరంత ప్రక్రియలో అడుగు ముందుకు వేయడం సహజమని విద్యార్థులకు సూచించారు. జీవితంలో మార్పు అనేది సహజమని కాలానుగుణంగా మార్పులకు మనం మారక తప్పదన్నారు. మన భవిష్యత్తు కోసం మన ఆశలను సఫలీకృతం చేసుకోవడం కోసం నిరంతరం కృషి పట్టుదలతో ప్రయత్నం చేసినప్పుడే విజయాలు సాధ్యమవుతాయని తెలిపారు. నేటి ఆధునిక సమాజంలో నిరంతరం కృషి పట్టుదల నేర్చుకోవాలని తపన ఉండాలని డైరెక్టర్ విష్ణు ప్రియ పేర్కొన్నారు. కాలంతో పాటు మనం పరిగెడుతూ నూతన ఆవిష్కరణలను తెలుసుకుంటూ అనుసరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం ఫేర్వెల్ డే కార్యక్రమంలో విద్యార్థులు రంగురంగుల డ్రెస్సుల తో ఆటపాట సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యాసంస్థల బోధన, బోధనేతర సిబ్బందితో పాటు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దేశం అభివృద్ధి విద్యతోనే: బండారు దత్తాత్రేయ

సికింద్రాబాద్, మార్చి 03 (వాయిస్ టుడే ప్రతినిధి): దేశం అభివృద్ధి చెందాలంటే విద్య ఎంతో అవసరమని హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ప్రతి ఒక్కరికి విద్య వైద్యం ఉపాధి కల్పించినప్పుడే దేశ భవితవ్యం పెరుగుతుందని పేర్కొన్నారు. బండారు వైష్ణవ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం అంబర్పేట్ గోల్నాక డివిజన్లోని లంకలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు బ్యాగ్ స్టేషనరీ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూతురు ట్రస్ట్ చైర్మన్ బండారు విజయలక్ష్మితో కలిసి ప్రారంభించి, విద్యార్థులకు బ్యాగ్ కిట్స్ పంపిణీ చేశారు. అనంతరం బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేపిస్తానని హామీ ఇచ్చారు.



# ప్రజా అర్జీలను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం, మార్చి -03 ( వాయిస్ టుడే ): ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

ముందుగా కలెక్టరేట్ లోని ప్రజావాణి దరఖాస్తుల నమోదు కంప్యూటర్ సెక్షన్ కు వెళ్లి అర్జీల నమోదును పరిశీలించారు. దరఖాస్తులను స్పష్టంగా కనపడే విధంగా స్కానింగ్ చేయాలని సూచించారు. అనంతరం చేయూత పెన్షన్ సహాయక కేంద్రం తనిఖీ చేసి తగు సూచనలు చేశారు. ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తమ శాఖకు వచ్చిన అర్జీలను మరొకమారు పరిశీలన చేసి, పెండింగ్ లో లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు.

సత్తుపల్లి మండలం చెరుకుపల్లి గ్రామ నివాసి తాటి రాములు సర్వే నెంబర్ 113 లో గిరిజనుడైన తన భూమిని గిరిజనేతరులు ఆక్రమించారని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సత్తుపల్లి తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం కార్పొరేషన్ ప్రకాశ్ నగర్ కు చెందిన సి. హెచ్. విజయ్ కుమార్ తన వ్యాపార నిమిత్తం బ్యాంకు నుండి లోన్ మంజూరు చేయించి దివ్యాంగుల కోటాలో మూడు చక్రాల ఎలక్ట్రిక్ బండి ఇప్పించగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ మెప్మా అధికారికి రాస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఖమ్మం నగరానికి చెందిన బత్తుల వినయ్ కుమార్ తాను వంద శాతం దివ్యాంగుడినని, దివ్యాంగుల కోటలో తనకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కల్లూరు మండలం నివాసిని ఎన్. సుజాత ప్రభుత్వ పాఠశాలల్లో ఏడవ తరగతి వరకు చదువుకున్నానని, కల్లూరు లోని నాగార్జున సాగర్ ప్రాజెక్టులో ఉన్న ఇరిగేషన్ కార్యాలయంలో స్వీపర్ పోస్ట్ ఖాళీగా ఉందని దివ్యాంగుల కోటాలో తనకు ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డీఈ ఎన్.ఎస్.పి. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రజావాణిలో డిఆర్వో పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో ఎన్. అరుణ, తదితరులు పాల్గొన్నారు.



## రహదారి కబ్జాకు గురి కాకుండా తగిన చర్యలు తీసుకోండి

### మున్సిపల్ కమిషనర్‌కు బిజెపి నేత మాసం గణేష్ ఫిర్యాదు

కరీంనగర్, మార్చి 03 (వాయిస్ టుడే): కరీంనగర్ పట్టణం కోతిరాంపూర్ 9వ డివిజన్ పరిధిలోగల పాండురంగ పంక్షన్ హాల్ గల్లీ నుండి బైపాస్ కు వెళ్లే రహదారిని కొందరు కబ్జా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని బిజెపి నాయకులు,కాంటెస్టెడ్ కార్పొరేటర్ మాసం గణేష్ నగర మున్సిపల్ కమిషనర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాసం గణేష్ మాట్లాడుతూ 20 ఏళ్లుగా ఆ ప్రాంతం మీదుగా రాకపోకలు కొనసాగించే ప్రజలను ఇబ్బందులకు గురి చేయడానికి ప్రయత్నిస్తున్నారనీ, ప్రస్తుతం ఇక్కడి రహదారి స్థలం తమదేనంటూ కొందరు బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని,ఈ విషయంపై లోగడ అధికారులకు ఫిర్యాదు చేసి, సామాజిక మాధ్యమంలో పోస్ట్ పెట్టినందుకు నన్ను కూడా బెదిరించే ప్రయత్నం చేశారని మాసం గణేష్ ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కు తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే ఇక్కడి రహదారిని తాజా మాజీ ప్రజా ప్రతినిధి అందదండలతో కబ్జా చేయడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారనీ, పాండురంగ ఫంక్షన్ హాల్ నుండి బైపాస్ కి వెళ్లే రహదారిని కబ్జాకు గురి కాకుండా మున్సిపల్ ఆధ్వర్యంలో తక్షణం తగిన చర్యలు తీసుకొని,స్థానిక ప్రజలకు న్యాయం చేయాలని,రహదారి కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు కోవాలని ఆయన డివిజన్ ప్రజల పక్షాన విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ సంబంధిత శాఖ అధికారులను పిలిచి వెంటనే విషయాన్ని పరిశీలించాలని సూచించారు.



## చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందచేయాలి

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్

కరీంనగర్, మార్చి 03 (వాయిస్ టుడే): నారాయణపూర్ రిజర్వాయర్ నుండి దిగువ ప్రాంతమైన రామడుగు మండలానికి సాగు నీరు అందించాలని రామడుగు మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో నీటి పారుదల శాఖ ఈఈకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ హాజరై మాట్లాడుతూ రామడుగు మండలంలోని మోతె వాగు ద్వారా చివరి ఆయకట్టు వరకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేసారు. నీటిపారుదల శాఖ ఈఈని నీటిని ఇదేవిధంగా విడుదల చేయాలని కోరగా మేము అధికారికంగా విడుదల చేయలేదని అనడం,కానీ కాంగ్రెస్ నాయకులు మాత్రం మేము నీటిని విడుదల చేశామని చెప్పుకోవడం సిగ్గు చేటని విమర్శించారు. కేవలం ఎన్నికల ప్రచారంలో అధికారం కోసం చివరి ఆయకట్టు వరకు సాగు నీటిని విడుదల చేస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి రాగానే ప్రభుత్వ అధికారులు ఒక తీరు,కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, నాయకులు ఒక విధంగా మాట్లాడం విడ్డురంగా ఉందని ఎద్దేవా చేశారు. బీజేపీ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు చేస్తారనే భయంతో రాత్రికి రాత్రే గండి కొట్టారని తెలిపారు. ఇదే విధంగా చివరి ఆయకట్టు వరకు పంటలకు నీరు అందించాలని సూచించారు. లేని పక్షంలో రైతులతో కలిసి పెద్ద సంఖ్యలో వచ్చి మేము కూడా గండి కొడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, మండల ప్రధాన కార్యదర్శిలు పోచంపెల్లి నరేష్, పురేళ్ల శ్రీకాంత్, యువ మోర్చా మండల అధ్యక్షుడు దురుశెట్టి రమేష్,మండల ఉపాధ్యక్షుడు వేముండ్ల కుమార్,బద్ధం లక్ష్మారెడ్డి, ఐటి సెల్ కన్వీనర్ మాడిశెట్టి జయంత్,దైవల తిరుపతి, మడికంటి శేఖర్, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## రమజాన్ ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన మంత్రి తుమ్మల



ఖమ్మం మార్చి 3 ( వాయిస్ టుడే ): రమజాన్ ఉపవాసాల పరమార్ధమేమిటి? సహెరీ, ఇఫ్తార్ శుభాల సంగతులు, రమజాన్ మనలో ఎలాంటి మార్పు కోరుతుంది తదితర విశేషాల సమాహారంతో గీటురాయి వారపత్రిక ముద్రించిన రమజాన్ ప్రత్యక సంచికను రాష్ట్ర వ్యవసాయ శాఖ , మార్కెటింగ్ మరియు చేనేత శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతు రమజాన్ పండగ మతసామరస్యానికి సోదర భావానికి ప్రతికని ఈ పండగను ముస్లింలందరూ జాతియా పండుగలా ముస్లిమేతరులతో కలిసి జరుపుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా ముస్లింలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ తమ ప్రభుత్వం ఎల్లప్పుడు మైనార్టీలకు అండగా ఉంటుందన్నారు. అనంతరం జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర సలహా మండలి సభ్యులు సాధిక్ అహ్మద్, రాష్ట్ర మాజీ కార్యదర్శి ముహమ్మద్ ఇల్యాస్, జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా, నాగరిక వికాస్ కేంద్రం మేనేజింగ్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ ముజీబ్ రమజాన్ ప్రత్యక సంచిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు అనంతరం సాధిక్ అహ్మద్ మాట్లాడుతూ రమజాన్ ఉపవాసాలు మనిషిలో ఎలాంటి మార్పు తీసుకొస్తాయో ఇందులోని వ్యాసాలు చక్కటి స్ఫూర్తినింపుతాయని ఆయన అన్నారు. ఇస్లామ్ పట్ల అపోహలు, అపార్థాలను తొలగించి నాలుగు దశాబ్దాలుగా గీటురాయి పత్రిక భిన్న వర్గాలకు వారధిగా నిలుస్తోందని ఆయన అన్నారు. ఈ పత్రికను ప్రజల్లోకి తీసుకెళ్లి రమజాన్ విశిష్టత గురించి తెలియజేయాలని ఆయన చెప్పారు. పవిత్ర రమజాన్ నెల విశిష్టతపై రచయితలు చేసిన విశ్లేషణలు చక్కని అవగాహన కల్పిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, ఖిల్లా, ఇంద్రనగర్, ఇస్లాంపేట అధ్యక్షులు అబ్దుల్ మలిక్, నిజాముద్దీన్, అబ్దుస్ సుబూర్, సభ్యులు , ఫయాజ్,ఇంతియాజ్, షేక్ ఇలియాస్, అబ్దుల్ రజాక్, గౌస్, ఎజాజ్ అహ్మద్ ,యమ్. పి.జె జిల్లా అధ్యక్షులు షక్ ఖాసిం కార్యకర్తలు, తదతరులు పాల్గున్నారు.



## కేజీబీవీ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

### పరీక్షల సమయంలో ఒత్తిడిని జయిస్తే విజయం మీదే - డా.కార్తీక్

బోయినిపెల్లి, మార్చి 03 (వాయిస్ టుడే): ప్రపంచ వినికిడి దినోత్సవాన్ని పురస్కరించుకుని బోయినిపెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డా కార్తీక్ ఆధ్వర్యంలో కేజీబీవి పాఠశాలలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా. కార్తీక్ మాట్లాడుతూ విద్యార్థులు మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువులో ముందంజలో ఉంటారని, కావున విద్యార్థులు ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని అన్నారు. విద్యార్థులు ఎక్కువ ఫ్రికెన్సీ ఉన్న శబ్దాలను వినడం వల్ల కర్ణభేరి చెడిపోయి వినికిడి లోపం వచ్చే ప్రమాదం ఉందని, మరియు చెవిలో హెడ్ ఫోన్లు, ఇయర్ బడ్స్ పెట్టుకుని అధిక శబ్దాలను విన కూడదని హితవు పలికారు. అలాగే పదవ తరగతి విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి లోను కాకుండా ఉండాలని తెలిపారు. పరీక్షలకు భయంతో కాకుండా విషయ పరిజ్ఞానంతో ప్రాక్టీస్ చేస్తే ఒత్తిడి తగ్గి పరీక్షలలో విజయం సాధిస్తారు అని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా ఉన్న సందేహాలు నివృత్తి చేసినట్లయితే ఒత్తిడి తగ్గి పరీక్షలలో విజయం సాధించడానికి దోహదం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవ్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు,హెల్త్ సూపర్వైజర్ హేమలత, పర్మాషిస్ట్ రాజ్ కుమార్, ఏఎన్ఎం ఉషారాణి,ఆశా లత పాల్గొన్నారు.

## 70 వేలకు పైగా చెల్లని ఓట్లు

### లెక్కింపు కేంద్రం వద్ద ఉద్రిక్తత



కరీంనగర్, మార్చి 03 (వాయిస్ టుడే): ఉమ్మడి అదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్,మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల లెక్కింపు కార్యక్రమం కరీంనగర్ పట్టణంలోని అంబేద్కర్ స్టేడియం లో ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా లెక్కింపు సమయంలో ఓట్లలో పోలయిన ఓట్లలో అధికంగా చెల్లని ఓట్లు రావడం కలకలం రేపింది. పట్టభద్రుల ఓట్లలో సుమారు70 వేలకు పైగా చెల్లని ఓట్లు రావడంతో పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థులు ఆందోళనకు దిగారు. పట్టభద్రుల ఓటర్లు అందరూ కొత్తగా ఓటు నమోదు చేసుకుని ఉండటం, అధికారులు ఓటర్లకు సరియైన అవగాహన కల్పించకపోవడం వల్లనే ఇలాంటి తప్పిదాలు జరిగాయని కావున రిపోలింగ్ జరపాలని డిమాండ్ చేశారు. పట్టబద్రులే కాకుండా ఉపాధ్యాయ ఓట్లు కూడా దాదాపు 800 పైగా చెల్లని ఓట్లు పడటం విస్మయానికి గురి చేస్తుంది.

## ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో ఫీజులు పెంచకుండా చర్యలు తీసుకోవాలి

### - ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి. ప్రవీణ్



ఖమ్మం, మార్చి 3 ( వాయిస్ టుడే): రానున్న మూడేళ్ళ కాలానికి ప్రైవేటు ఇంజనీరింగ్,బీఎస్సీ అగ్రికల్చర్, ఫార్మసీ తదితర కళాశాలలో ఫీజులు పెంపు కోసం తెలంగాణ ఫీజు నిర్ణయాధికార సంస్థ (టిఎఫ్ ఆర్సీ) గత ఫీజుల ఆడిట్ రిపోర్ట్స్ హడావుడిగా హియరింగ్ చేస్తూ లక్షల రూపాయల ఫీజులు ఖరారు చేయకుండా చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోంది. అని జిల్లా కార్యదర్శి ప్రవీణ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ.. గత ఫీజులు కోసం లక్షలాది రూపాయలు పెంచుకోని కనీస సదుపాయాలు కల్పించలేదు. నకిలీ ఆడిట్ రిపోర్ట్స్ సమర్పించి, కోర్సులు కొత్తగా వచ్చాయి, తరగతులు పెంచాము. జీతాలు, మౌళిక వసతులు పెరిగాయని పేరుతో, ఇన్ టెక్ వివరాలు, ల్యాబ్స్, లైబ్రరీ, పుస్తకాలు కొనుగోలు, లెక్చరర్స్ జీతాలు ఎక్కువ ఇచ్చినట్లు చూపించి, తర్వాత వారినుండి రీకవరీ. చేసుకుంటున్నారు. ఆయా ఖర్చులు వివరాలు తప్పులు ఇచ్చి కాలేజీలు ఫీజులు పెంచాలని కోరుతున్నారు.

ఈ వివరాలుపై క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఫీజులు పెంపు నిర్ణయం తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది. హడావుడిగా కాకుండా సరిగ్గా ఆడిట్ చేసిన రిపోర్ట్స్ తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. ఇప్పటికే కన్వీనర్ కోటా ఫీజులు, మేనేజ్మెంట్ ఫీజులు, డోనేషన్లు భారీగా పెంచారు. ఇప్పుడు మళ్ళీ ఫీజులు భారీగా పెంచే అవకాశం ఉంటుంది. కావున సక్రమంగా ఆడిట్ చేసి, కల్పిస్తున్న సౌకర్యాలు వెరిపై చేసిన తర్వాతే ఫీజులు పెంపు ఆలోచనలు చేయాలి. గతంలో కూడా హడావుడి విచారణ చేసి, భారీగా ఫీజులు పెంచి, మళ్ళీ తగ్గించడంతో కొన్ని కళాశాలలు విద్యార్థులను వేధించారు. విద్యార్థులకు నష్టం చేసే చర్యలు వెనక్కి తీసుకోవాలి. బి- కేటగిరి ప్రవేశాలు కూడా ఆన్ లైన్ ద్వారా భర్తీ చేసి అక్రమ పద్ధతిలో డోనేషన్లు తీసుకోకుండా చర్యలు తీసుకోవాలి. ఫీజులను ఏకపక్షంగా పెంచితే ఆందోళనలు చేస్తామని హెచ్చరిస్తున్నామ.



## మహిళా దినోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ

ఖమ్మం , మార్చ్ 03 ( వాయిస్ టుడే )బీ మహిళా దినోత్సవ వేడుకల పోస్టర్ ను కలెక్టర్ ముజామిల్ ఖాన్, అడిషనల్ కలెక్టర్ డాక్టర్ పి శ్రీజ , కలెక్టరేట్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి జి ఉషశ్రీ కార్యదర్శి పి సుధారాణి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి టీజీవో జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ కార్యదర్శి మోదుగు వేలాద్రి ట్రెజరర్ కే శేషు ప్రసాద్ హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సూరంపల్లి రాంబాబు హాజరయ్యారు. మార్చి 8 వ తారీకు ఉదయం నుండి సాయంత్రం వరకు వివిధ క్రీడల పోటీ కార్యక్రమాలు ఉంటాయని జిల్లాలోని గెజిటెడ్ అధికారులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా గెజిటెడ్ అధికారులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు మహిళలు జిల్లాలో వివిధ విభాగాలలో సమర్థవంతంగా వారి బాధ్యతలు నిర్వహిస్తున్నారని వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వాహకులు, కార్యవర్గ సభ్యులు వై మంజుల సంయుక్త కార్యదర్శి, కె విజయలక్ష్మి ఆర్గనైజింగ్ సెక్రటరీ, బి శారద పబ్లిసిటీ సెక్రటరీ, ఆశాలత డిస్టిక్ పంచాయతీ ఆఫీసర్, కళావతి బాయ్ డిఎం అండ్ హెచ్ ఓ, రాజేశ్వరి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, అరుణ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, పద్మశ్రీ డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్, జి జ్యోతి బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్, ఎన్ మాధవి ఎంప్లాయిమెంట్ ఆఫీసర్, డి పుష్పలత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మిషన్ భగీరథ, ఎన్ విజయలక్ష్మి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్, ఎన్ కనకదుర్గ, బి నాగేంద్ర కుమారి, ప్రమీల, డి సుజాత, లావణ్య, వాణిశ్రీ, వాసవిరాణి, ఉదయశ్రీ, చంద్రకళ, నాగమణి, జోష్న, వీరభద్రమ్మ, విజయ్ కుమారి, సరళ దేవి, నాగమణి, ప్రమీల, రమాదేవి, అనిత, సుమ మాధురి, కృష్ణకుమారి మరియు మహిళా గెజిటెడ్ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కవిత డిగ్రీ కళాశాల విద్యార్థులకు బహుమతులు

ఖమ్మం మార్చి 3 ( వాయిస్ టుడే): స్థానిక,గట్టయ్య సెంటర్ కవిత డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఖమ్మం ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ మరియు కవిత మెమోరియల్ డిగ్రీ కాలేజీలలో నిర్వహించిన డిస్టిక్ లెవెల్ జాతీయ సైన్స్ డే ఈ కార్యక్రమంలో పాల్గొని వి.శ్రీజ ఎలోక్యూషన్ విభాగంలో ప్రథమ బహుమతి, జి గోపి ఇంకబేటివ్ ఐడియాస్ విభాగంలో ద్వితీయ బహుమతి, కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాలలో జరిగిన డిస్టిక్ లెవెల్ క్విజ్ పోటీలలో ఏ మనస్వి రత్నం , జి సోనియా , డి భవాని, తృతీయ బహుమతి గెలుపొందారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పి ఉషా కిరణ్ కుమార్, డిగ్రీ కళాశాల. ప్రిన్సిపాల్ డా. రాధాకృష్ణమూర్తి, పిజి కళాశాల ప్రిన్సిపాల్ పి రోజారాణి, అకడమిక్ కో ఆర్డినేటర్ పి శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ ఎస్ కే జానీ మియా, సిహెచ్ రాజేష్, ఇతర అధ్యాపక బృందం మరియు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# ఫలించిన దశాబ్దాల కల

**ముదిగొండ, ఎర్రుపాలెం మండల కేంద్రాల్లో 50 పడకల ఆసుపత్రులు మంజూరు**

**మధిర నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి రానున్న అత్యున్నత వైద్య సేవలు**

**ఒక్కో ఆసుపత్రి నిర్మాణానికి 22 కోట్లు ఖర్చు చేయనున్న ప్రభుత్వం**




ముదిగొండ మండలం మార్చి 3 వాయిస్ టుడే : ఏ మాత్రం అనారోగ్యం పాలైన.. అయితే ఖమ్మం, లేదంటే విజయవాడ పరుగులు పెట్టాల్సిన పరిస్థితి. పదుల కిలోమీటర్లు ప్రయాణించి, లక్షలు ఖర్చు పెడుతున్న దుస్థితి. నిపుణులైన వైద్యులు లేక దశాబ్దాలుగా ఎరుపాలెం, ముదిగొండ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ఉన్న ప్రాథమిక వైద్యశాలలో ఒకే ఒక డాక్టర్, ఆస్పత్రులు శిథిలావస్థకు చేరాయి. నియోజకవర్గ ప్రజలకు విద్య, వైద్యం, సాగు రంగాల్లో శాశ్వత పరిష్కారం చూపించాలని నిరంతరం తపించే డిప్యూటీ సీఎం, మధిర ఎమ్మెల్యే భట్టి విక్రమార్క మల్లు ప్రజా ప్రభుత్వంలో శరవేగంగా అనుమతులు సాధిస్తున్నారు. పదేళ్ల కరువు తీరిపోవాలన్న కసి ఆయనలో అడుగడుగునా కనిపిస్తుంది. పీపుల్స్ మార్చ్ పేరుతో మధిర నియోజకవర్గ పల్లె పల్లెనా పాదయాత్ర చేశారు. ఏ గ్రామానికి, ఈ అవసరం ఉందో నాడే రాసుకున్నారు. వాటిని నేడు ఒక్కొక్కటి పక్కాగా అమలు చేసుకుంటూ అభివృద్ధిలో రాష్ట్రంలో నే మధిర నియోజకవర్గాన్ని మోడల్ గా నిలుపుతున్నారు.

భట్టి విక్రమార్క ఎక్కడ ఉన్నా ఆయన మనసంతా మధిర చుట్టే తిరుగుతుంది, మధిర జనం కనబడితే చాలు చిరునవ్వుతో ఆగిపోతారు.. ఆపన్న హస్తాన్ని అందించి ముందుకు కదులుతారు . అందుకే ఎవరెన్ని మాట్లాడిన ఆయన వెంట మధిర జనం పరుగులు పెడతారు.. పూలతో స్వాగతం పలుకుతూ, కలకాలం మీరే కావాలంటూ మంగళహారతులు పడతారు. ఆయన పర్యటన అంటే నియోజకవర్గం ప్రజలకు పండుగే.. చిన్న, పెద్ద తేడా లేకుండా రోడ్ల వెంట పరుగులు పెడతారు. గత పది ఏళ్ళ నిర్లక్ష్యానికి గురైన నియోజకవర్గము.. ప్రస్తుతం వేలకోట్ల అభివృద్ధి పనులతో ఏ పల్లెనా చూసిన ఉత్సాహం ఉప్పొంగుతుంది. ప్రశ్నించేవాడు లేదా పాలించేవాడే నాయకుడు కావాలన్నా ఎన్నికల ముందు మాటలు మనసంతా నింపుకొని ఆచరణలో చూపెడుతున్నారు.

ఈ క్రమంలోనే తాజాగా ముదిగొండ, ఎర్రుపాలెం మండల కేంద్రాల్లో 50 పడకల ఆసుపత్రిలో నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఒక్కో ఆసుపత్రి నిర్మాణానికి ప్రభుత్వం రూ. 22 కోట్లు ఖర్చు చేయనుంది. ఇంతకాలం ప్రాథమిక వైద్యానికే పరిమితమైన ముదిగొండ, ఎర్రుపాలెం మండల కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రజా ప్రభుత్వం తాజా నిర్ణయంతో చిన్నపిల్లల అనారోగ్యం, ఎముకలు సమస్యలు, మహిళల అనారోగ్యం తోపాటు సాధారణ జబ్బులకు ఎం.డి. స్థాయి డాక్టర్లు మండల కేంద్రంలోనే మ కాం వేసి వైద్య సేవలు అందించనున్నారు. ఆధునిక భవనం, రోగం నయం అయ్యే వరకు ఆస్పత్రిలోనే ఉండి చికిత్స పొందేందుకు అవసరమైన భోజనం, వసతి వంటి అన్ని సదుపాయాలు కొత్త ఆసుపత్రిలో అందుబాటులోకి రానున్నాయి. ప్రభుత్వం తాజా నిర్ణయంతో రెండు మండలాల్లో లక్షలాదిమంది నిరుపేద, మధ్య తరగతి వర్గాలకు ఉచితంగా మెరుగైన వైద్యం అందుబాటులోకి రానుంది. కరోనా వంటి మహమ్మారులు వచ్చినా ఇక నిర్భయంగా ఎదుర్కోవచ్చు.




## తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యంలో పోస్ట్ కార్డుల ఉద్యమము

ఖమ్మం , మార్చి 3 ( వాయిస్ టుడే): తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మయూరి సెంటర్ అమరవీరుల స్థూపం దగ్గర తెలంగాణ ఉద్యమకారులు పోస్ట్ కార్డ్ మీద కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారులకి ఇచ్చిన హామీలైన ప్రతి ఉద్యమకరుడికి 250 చ: గ: స్థలాన్ని , 25వేల పెన్షన్ సౌకర్యం , గృహ నిర్మాణం కొరకు 10లక్షల రూపాయల నగదు లను వెంటనే అమలు చెయ్యాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాసి పోస్ట్ బాక్స్ లో వెయ్యడం జరిగింది . 33జిల్లాలో ఉన్న తెలంగాణ ఉద్యమ కారులు అందరూ తమ తమ జిల్లాల్లో ఈ పోస్ట్ కార్డ్ ఉద్యమము ద్వారా పోస్ట్ కార్డ్ లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్ట్ చేస్తున్నారు . కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వారి మానిఫెస్టో లో గత ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకరులకి పైన తెల్పిన హామీలను 6 గ్యారంటీల క్స్కీమ్ లో పొందుపరచడం జరిగింది . కాబట్టి ఆ హామీలను అమలు చెయ్యాలని కోరుతూ పోస్ట్ కార్డ్ ఉద్యమము ప్రారంభం చేశారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా "కె.వి.కృష్ణారావు , తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య మరియు ఉద్యమకారులు గుంతేటి వీరభద్రమ్ , పెళ్లూరి విజయ్ కుమార్ , రవిచంద్ర చౌహాన్, షేక్ నాగుల్ మీరా, షేక్ అబ్బాస్ అలి, బురాన్, ఆసిఫ్, శ్రీనివాస్ నాయక్, బాలిని భాస్కరరెడ్డి, దేవిరెడ్డి విజయ్, భట్టు రాజేందర్ నాయక్, బెల్లంకొండ నాగేశ్వరావు, రాము గౌడ్, వల్లేపు సోమరాజు , యాకూబ్ , గాలి రాము గౌడ్ , ఆంకాలు, శ్రీనివాస్ విజయ్, గద్దే వెంకట్రామయ్య , రెడ్డేబోయిన వరలక్ష్మి , కొరివి ధనలక్ష్మి , కామని అనంతలక్ష్మి, స్వరూప, ధనలక్ష్మి, జయ తదితరులు పాల్గొన్నారు.




## ఇన్నోవేషన్‌తోనే భారత్ ముందడుగు

ఖమ్మం , మార్చ్ 3 ( వాయిస్ టుడే): సైన్స్ రంగంలో అభివృద్ధి సాధించాలంటే నూతన ఇన్నోవేషన్ను ముందుకు తీసుకెళ్లాల్సిన ఆవశ్యకత భారత్లో ఉందని దీనిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు శాస్త్రవేత్తలు ఎంతో కృషి చేస్తున్నారని తెలంగాణ అకాడమీ సైన్సెస్ అధ్యక్షులు, మాజీ సిసి ఎండి డైరెక్టర్ ప్రొఫెసర్ సిహెచ్ మోహన్ రావు అన్నారు. కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాలలో సోమవారం ముగిసిన సైన్స్ డే ముగింపు దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. దైనందిన జీవితంలో సైన్స్ కు ఎంతో ప్రాముఖ్యత పెరిగిందని గొప్ప గొప్ప సైంటిస్టులు ఎన్నెన్నో ఆవిష్కరణలు చేసి దేశంలోనే మంచి శాస్త్రవేత్తలుగా పేరుగాంచారని ఆయన గుర్తు చేశారు. ఇందుకోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వారికి కావలసిన వనరులను తక్షణమే రాయితీ తో ఏర్పాట్లు చేయడం గర్వనీయమన్నారు. విజ్ఞానం ద్వారా కొత్త ఆవిష్కరణలు వికాసిత్ భారత్ తోనే సాధ్యమవుతుందని దీని ద్వారా నైపుణ్యాలను పెంపొందించుకునే అవకాశాలు ఉన్నాయన్నారు. తెలంగాణ అకాడమీ సైన్సెస్ వరంగల్ జోన్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ కే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ యువత ద్వారానే వికాసిత్ భారత్ సాధ్యమవుతుందని అన్నారు. సైన్స్ రంగంలో నూతన ఆవిష్కరణతో పాటు ప్రపంచంలోనే మన శాస్త్రవేత్తలు ముందున్నారని దీనిని ప్రతి విద్యార్థి దృష్టి కేంద్రీ కరించాలన్నారు. మ్యాథమెటిక్స్ ఎన్ ఆర్ ఆర్ మహబూబాబాద్ జిల్లా కోఆర్డినేటర్ ప్రొఫెసర్ వి సాంబశివరావు మాట్లాడుతూ సైన్స్ రంగంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. కళాశాల చైర్మన్ ఎం నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ కొచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని కొత్త ఆవిష్కరణ వైపు దృష్టి పెట్టి జిల్లాకు ఖ్యాతిని తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.రమణారావు, వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్ ఆంజనేయులు వివిధ విభాగాల అధిపతులు,ఐక్యూఎస్ కోఆర్డినేటర్ అజయ్ కుమార్, అధ్యాపకులు, ఎన్సీసిసి, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సైన్స్ కార్యక్రమాల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను ప్రొఫెసర్ సిహెచ్ మోహన్ రావు అందజేశారు.



## ఎస్సీ వర్గీకరణను వెంటనే పూర్తిచేయాలి

ముదిగొండ మార్చి 3 వాయిస్ టుడే : ఈ నెల 5న ఖమ్మం కేంద్రంగా జరిగే మాదిగల మహా డప్పు ప్రదర్శనను విజయవంతం చేయండి మాన్యశ్రీ మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ముదిగొండ మండలం లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొడ్డు అనిల్ మాదిగ పడిశాల నాగేశ్వరరావు మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఇన్చార్జ్ ఏపూరి వెంకటేశ్వర్లు మాదిగ పాల్గొని మాట్లాడుతూఎస్సీ వర్గీకరణ విషయం లో జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదిక లో లోపాలను సరిచేసి ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఎస్సీ వర్గీకరణను ఏ బి సి గ్రూపులుగా కాకుండా ఏ బీ సీ డీ గ్రూపులుగా కేటాయించి అన్ని కులాలకు సమన్యాయం చేయాలని మరియు తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఇద్దరకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరసనగా ఈ నెల 4 నుంచి 10 వరకు జరిగే డప్పుల ప్రదర్శన లో భాగంగా ఈ నెల 5 న ఉదయం 10:00 గంటలకు ఖమ్మం కేంద్రంగా జరిగే మాదిగల మహా డప్పు ప్రదర్శనలకు గ్రామ మండల కేంద్రాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి మండల అధ్యక్షులు మండల అధ్యక్షు పడిశాల నాగేశ్వరరావు మాదిగ యద్ర రాతి నాగరాజు మాదిగ నజీమ్ పాషా సాయి విజయ్ కుమార్ ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఇసుక కూపన్లు జారీ



ముదిగొండ మండలం మార్చి 3 వాయిస్ టుడే : నేడు అనగా మంగళవారం 4 వ తారీఖు నుంచి ముదిగొండ మండలం గంధసిరి, పెద్దమండవ మున్నేర్ల నుంచి ఇసుకను తోలుకునేందుకు కూపన్లు జారీచేయడం జరుగుతుంది ఒక్క ట్రాక్టర్ ట్రక్కు ఇసుక కోసం రూ.1500 బ్యాంకులో చెల్లించి అట్టి డిడిని తహాసీల్దార్ కార్యాలయంలో అందజేసి కూపన్ తీసుకోవాలని రోజుకు ఒక ట్రాక్టర్ కు ఒక ట్రక్కు ఇసుక తోలుకునేందుకు ఒక కూపన్ మాత్రమే జారీ చేయడం జరుగుతుంది. ఇదే అదునగా చేసుకొని ఇసుక అక్రమానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తాసిల్దార్ సునీత ఎలిజబెత్ ఒక ప్రకటనలో తెలిపారు.

## వక్ఫ్ బోర్డు సీఈవోని కలిసిన సాధిక్ షేక్



ఖమ్మం, మార్చి 3 ( వాయిస్ టుడే): తెలంగాణ స్టేట్ వక్ఫ్ బోర్డు సీఈఓ అసదుల్లా ను మర్యాదపూర్వకంగా కలిసి వక్ఫ్ చట్ట సవరణ బిల్ వ్యతిరేక తీర్మానం పై ప్రశంసించిన అడ్వకేట్ సాదిక్ షేక్‌లి తెలంగాణ స్టేట్ వక్ఫ్ బోర్డు సీఈఓ అసదుల్లా ను మర్యాదపూర్వకంగా సమ్మాన్ ఎన్జీవో వ్యవస్థాపక అధ్యక్షుడు అడ్వకేట్ సాదిక్ షేక్ కలిసి వక్ఫ్ చట్ట సవరణ బిల్ పై రాష్ట్ర వక్ఫ్ బోర్డు వ్యతిరేక తీర్మానాన్ని , సీఈఓ విధులను పొడిగిస్తూ వెలువడిన హై కోర్టు ఉత్తర్వుల పై హర్షం వ్యక్తం చేశారు . బిజేపీ ఎన్ డి ఏ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వక్ఫ్ చట్ట సవరణ బిల్ 2024 కి వ్యతిరేకంగా తీర్మానం చేసిన భారతదేశ మొట్టమొదటి వక్ఫ్ బోర్డు గా తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చరిత్ర కి ఎక్కడం ఎంతో గర్వకారణం అని సీఈఓ చైర్మన్ , బోర్డు మెంబర్ లకు అడ్వకేట్ సాదిక్ షేక్ శుభాకాంక్షలు తెలిపారు . తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు సీఈఓ గా అసదుల్లా విధులను పొడిగిస్తూ హై కోర్టు ఇచ్చిన తీర్పును కూడా సాదిక్ షేక్ స్వాగతించారు . అసదుల్లాహ్ లాంటి సీనియర్ మరియు సిన్సియర్ అధికారులు వక్ఫ్ బోర్డు కి ఎంతో అవసరం అని వారి సేవలు ఎప్పుడూ ప్రశంసనీయం అని పేర్కొన్నారు . వక్ఫ్ చట్ట సవరణ బిల్ పై భవిష్యత్తు కార్యాచరణ , వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ , రెవెన్యూ అభివృద్ధి తదితర అంశాల పై సీఈఓ అసదుల్లా తో హైదారాబాద్ వక్ఫ్ బోర్డు ఆఫీస్ లో కలిసి చర్చించడం ఎంతో సంతృప్తినిచ్చిందని భవిష్యత్తు కార్యాచరణ వక్ఫ్ చట్ట సవరణ బిల్ పై చట్ట సభల్లో జరిగే తీరుని బట్టి ప్రకటిస్తాం ముఖ్యంగా సమ్మాన్ ఎన్జీవో తరపున వక్ఫ్ చట్ట సవరణ బిల్ వల్ల కలిగే నష్టాలను, ప్రమాదాలను రాజ్యాంగ ఉల్లంఘనలను ప్రజలకు వివరిస్తూ చైతన్య కల్పిస్తున్నాం అని పేర్కొన్నారు.




## జాదవ్ పూర్ యూనివర్సిటీ విద్యార్థులపై దాడికి పాల్పడిన టిఎంసి గుండలపైన కఠిన చర్యలు తీసుకోవాలి

### పశ్చిమ బెంగాల్ విద్యాశాఖ మంత్రి బ్రత్య బసు తన పదవికి రాజీనామా చేయాలి: కాంపెల్లి అరవింద్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు

కరీంనగర్, మార్చి 033 (వాయిస్ టుడే): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ శాతవాహన యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో మెయిన్ గేట్ ముందు దాడి కి పాల్పడిన తృణమూల్ కాంగ్రెస్ గుండాలపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని, టిఎంసి విద్యా శాఖ మంత్రి బ్రత్య బసు రాజీనామా చేయాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ విద్యాశాఖ మంత్రి బ్రత్య బసు మరియు అతని అనుచరులు విద్యార్థులపై దాడి చేయడం సిగ్గు మాలిన చర్యగా అని వారు అన్నారు.టిఎంసి యూనివర్సిటీ టీచర్స్ ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరు అయ్యేందుకు వచ్చిన విద్యా శాఖ మంత్రికి విద్యార్థులు శాంతి యుతంగా నిరసన తెలియచేసి,వినతిపత్రం ఇవ్వడానికి ప్రయత్నించినప్పుడు వారిని హింసించారు.పశ్చిమ బెంగాల్ లో 2017నుండి ఎన్నికలు జరగడం లేదు చివరి ఎన్నికలు 2020 లో ముగిశాయి దానితో విద్యార్థులు ఎన్నికలు నిర్వహించాలి అని కోరితే ఇలా రక్షసత్వంగా వ్యవహరించడం ఏ మాత్రం సమంజసం అని వారు ప్రశ్నించారు.ప్రశ్నిస్తే అక్రమంగా అరెస్టులు చేయడమా ? విద్యార్థులపై నేరుగా వాహనాన్ని ఎక్కించి తొక్కుకుంటూ విద్యార్థులను చంపివేసే ప్రయత్నమే అక్కడ జరిగింది,విద్యాశాఖ మంత్రి తప్పుడు కేసు విద్యార్థులపై పెడుతే అస్సలు సహించబోము అని అన్నారు.విద్యార్థుల న్యాయమైన డిమాండ్ లను వెంటనే పరిష్కరించాలి, అక్రమ కేసులు ఎత్తివేయాలని దేశవ్యాప్తంగా విశ్వవిద్యాలయాలలో విద్యార్థి సంఘం ఎన్నికలు నిర్వహించాలి అని డిమాండ్ చేశారు.వెంటనే పశ్చిమ బెంగాల్ విద్యా శాఖ మంత్రి తన పదవికి రాజీనామా చేసి విద్యార్థులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి అన్నారు.విద్యార్థులపై ఇలాంటి దాడులు నిర్వహిస్తే దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలకు విద్యార్థులు కధం తొక్కుతారు అని తెలియచేశారు.ఈ కార్యక్రమంలోఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ అధ్యక్షులు చిట్యాల రాజు,ప్రధాన కార్యదర్శి ఇందురి రాకేష్ నాయకులు మహేందర్, సందీప్,సాయి కుమార్, దీక్షిత్,అరుణ్,సందీప్ ,వసంత్,నరేష్,ప్రవీణ్,వినోద్ ,భీమ్ పాల్గొన్నారు.



## బి ఆర్ ఎస్ పార్టీని బలోపేతం మా లక్ష్యం

రాయికల్(వాయిస్ టుడే): రాయికల్ మండలం మూట పెల్లి గ్రామ కార్యకర్తల సమన్వయ కమిటీ సమావేశం రాయికల్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్ పట్టణ కో-ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మూట పెల్లి గ్రామ సమన్వయ కమిటీ ఎన్నిక నిర్వహించారు గ్రామ శాఖ సమన్వయ కమిటీ అధ్యక్షుడిగా అలుపట్ల లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా అరుగుల దామోదర్, పూదరి వేణు, ప్రధాన కార్యదర్శిగా సంద్ర అంజయ్య మరియు యువజన విభాగం అధ్యక్షుడిగా గుమ్మల నాగరాజు , ఉపాధ్యక్షులుగా బెక్కం రాజేష్, సురకంటి రాజేశ్వర్ రేడ్డి, ప్రధాన కార్యదర్శిగా తొగరి లక్ష్మీ నర్సయ్య నియమించడం జరిగింది. ఇట్టి సందర్భంగా తురగ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క పార్టీ కార్యకర్త పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగా పనిచేయాలి ,రానున్న స్థానిక సంస్థల ఎలక్షలల్లో మన పార్టీ అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా పని చేయాలని , కష్టపడే కార్యకర్తలకు పార్టీ అండగా వుంటుందని రానున్న భవిష్యత్ లో పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వారు అన్నారు. ఈ కార్యక్రమలో మండల సమన్వయ కమిటీ సభ్యులు కొల్లూరి వేణు, కంటే గంగారం, నాయకులు ప్రశాంత్ రావు,పవన్ ,ఆరె బుచ్చన్న, నాగరాజు, సురేష్ , గుండ నాగరాజు, క్రిష్ణ, షకిల్, రాజేష్, అజయ్, వంశీ, రఘు , మోక్సద్, వినిత్ తదితరులు పాల్గొన్నారు..

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన దేపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా మార్చ్ 3: (జడ్చర్ల )నవాబుపేట్ మండలం దేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీ లో మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు సందర్భంగా ఎమ్మెల్యే పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాబోయే బిఆర్ఎస్ పార్టీ దే అధికారం కోసం మనమందరం కృషిచేసి బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి కచ్చితంగా వస్తుంది కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దు అని అన్నారు, పార్టీ లో చేరిన వారు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉప సర్పంచి దామోదర్, పద్మయ్య, ఆర్ భాస్కర్, శ్రీను, వెంకటేష్, బిఆర్ఎస్ పార్టీలో చేరారు.



# ప్రజలు జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి: జిల్లా ఎస్పీ జానకి

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా మార్చ్ 3 :పాలమూరు టౌన్‌బీ పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించుకోవాలని నిర్ణయించుకుంటే, రాజీమార్గమే రాజమార్గం అనే సూత్రాన్ని అనుసరించి, వివాదాలను చక్కదిద్దుకోవడానికి జాతీయ లోక్ అదాలత్ అద్భుతమైన అవకాశం అని జిల్లా ఎస్పీ జానకి, అన్నారు.

జిల్లాలో వివిధ రకాల రాజీపడదగిన కేసుల్లో ఉన్న కక్షిదారులకు విజ్ఞప్తి చేస్తూ, మీడియా ప్రకటన విడుదల చేశారు. ఉచిత న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో, మార్చి 8వ తేదీ వరకు మహబూబ్ నగర్ మరియు జడ్చర్ల కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది. కక్షిదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, తమ కేసులను రాజీ చేసుకోవచ్చని తెలిపారు.



**ఎలాంటి కేసులు రాజీ పడవచ్చు?**

1. యాక్సిడెంట్ కేసులు
2. చీటింగ్ (మోసం) కేసులు
3. కొట్టుకున్న కేసులు
4. వివాహ బంధానికి సంబంధించిన కేసులు
5. చిన్న చిన్న దొంగతనం కేసులు
6. కరోనా సమయంలో నమోదైన కేసులు
7. డ్రంక్ అండ్ డ్రైవ్ (మద్యం మత్తులో వాహనం నడిపిన కేసులు)
8. ఇతర రాజీపడదగిన కేసులు

కోర్టుకు ఎలా హాజరు కావాలి?

1. మీకు తెలిసిన వ్యక్తులపై ఏమైనా కేసులు ఉంటే, వీటిని జాతీయ లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవడానికి ఫిర్యాదు దారుడు మరియు నిందితుడు ఇద్దరూ కోర్టుకు హాజరుకావాలి.
2. తమ ఆధార్ కార్డు తీసుకుని, సంబంధిత కోర్ట్ లేదా నిర్ణీత ప్రదేశంలో హాజరు కావాలి.
3. కోర్టులో హాజరైన వెంటనే, రాజీ ప్రక్రియను పూర్తి చేసి, కేసును పూర్తిగా ముగించుకునే అవకాశం ఉంటుంది.

?జాతీయ లోక్ అదాలత్ ద్వారా లాభాలు,లీగల్ ఫీజు, కోర్టు ఖర్చుల తగ్గింపు సులభమైన, తక్కువ ఖర్చుతో కూడిన శాంతి సాధన మార్గం

ప్రతిరోజూ కోర్టుకు తిరగాల్సిన అవసరం లేకుండా సమస్యను ఒకే రోజు పరిష్కరించుకునే అవకాశం జాతీయ లోక్ అదాలత్ బాధితులకు మంచి అవకాశం అని ఎస్పీ జానకి తెలిపారు. కేసులలో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని శాంతి, న్యాయం పొందాలని సూచించారు.



## వివాహిత అనుమానాస్పద మృతి

ఆసిఫాబాద్ జిల్లా, పెంచికల్పేట్, వాయిస్ టుడే : లోడ్పల్లి, పెంచికల్పేట్: పెంచికల్పేట్ మండలంలోని లోడ్పల్లి గ్రామంలో ఓ వివాహిత అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందింది. గ్రామానికి చెందిన గుర్లె లలిత (35) గురువారం వ్యవసాయ పనుల నిమిత్తం చేను వద్దకు వెళ్లి అక్కడే మృతి చెందింది. మృతురాలి అత్త లక్ష్మి చేను వద్దకు వెళ్లి లలితను మృతదేహంగా గుర్తించి గ్రామస్తులు, పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న కాగజ్నగర్ రూరల్ సీఐ శ్రీనివాసరావు, ఎస్సై కొమురయ్యలు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్‌ల సాయంతో సాక్ష్యాలు సేకరించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కాగజ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా దర్యాప్తు కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు.మృతురాలికి భర్త గణేష్, ఒక కూతురు, ఒక కుమారుడు ఉన్నారు. గ్రామంలో ఈ సంఘటన కలకలం రేపింది.



## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి (వాయిస్ టుడే) మార్చ్ 3: సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రెండుపడక గదుల ఇళ్లు మంజూరు, రైతు భరోసా, మున్సిపల్ వార్డుల్లో పారిశుధ్య కార్యక్రమాలు, మున్సిపల్ రోడ్లు ఆక్రమణ, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ రోజు ప్రజావాణి లో (52) ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న అర్జీలపై చర్యలు చేపట్టి దరఖాస్తు దారునికి సమాచారం అందించాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ సీఈవో చందర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పలు కార్యక్రమంలో పాల్గొన్న దయాకర్ రెడ్డి

పాలేరు, మార్చి 3 (వాయిస్ టుడే ).... తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలంలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా తిరుమలాయపాలెం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైష్ణవి వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు.అనంతరం సిమెంట్ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా నూతన వధూవరులను నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్,మండల కాంగ్రెస్ నాయకులు గోళ్ల లింగయ్య, కొలిచలం వెంకటేశ్వర్లు, మాచర్ల నాగరాజు, వారా నాగరాజు, మద్దినేని వారినాథ్,తోట వెంకట్,వాసు, చింతకాయల యశ్వంత్,మాచర్ల లింగయ్య పాల్గొన్నారు.

## రామేశ్వరపల్లి పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం



కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 3: కామారెడ్డి మండలం రామేశ్వరపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయుడు రాములు తెలిపారు. విద్యార్థులే ఉపాధ్యా యులుగా మారి పిల్లలకు పాటలు బోధించారు. %ఎవీ% మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు వల్ల విద్యార్థుల్లో ధైర్యం, విషయావగాహన, వ్యక్తి నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు గిరి, సహదేవ్, సురేశ్, కల్పన, అరుంధతి విద్యార్థులు పాల్గొన్నారు.



## బ్రిడ్జ్ పూర్తి చేయాలని డి. ఎ. ఓ సంతోషి మేడంకు వినతి పత్రం

కామరెడ్డి వాయిస్ టుడే మార్చ్ 3: రామారెడ్డి మండల కేంద్రంలోని గంగమ్మ వాగు బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బి ఈ ఈ కార్యాలానికి వెళ్లడం జరిగింది ఈ.ఈ లీవ్ లో ఉన్నందున ఫోన్లో మాట్లాడడం జరిగింది. వర్షాకాలం వస్తునందున బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని కామారెడ్డి జిల్లా కేంద్రానికి బ్రిడ్జి వారధిగా ఉన్నందున 20 గ్రామాల ప్రజలు ఈ బ్రిడ్జి పై నుండి కామారెడ్డి జిల్లా కేంద్రానికి వివిధ పనుల నిమిత్తము రావడం జరుగుతుంది. రైతులకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున వర్షాకాలము మొదలుకాకముందే బ్రిడ్జి నిర్మాణం పూర్తిగా చేపట్టి అందుబాటులోకి తేవాలని కోరడం జరిగినది. డి. ఎ. ఓ సంతోషి మేడం కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సదాశివ నగర్ మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు కాలభైరవ స్వామి టెంపుల్ మాజీ చైర్మన్ గంజి సతీష్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పడిగేల శ్రీనివాస్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు జంగం లింగం మరియు రాజు పాల్గొనడం జరిగినది.



## మిల్లు కార్మికుల సమావేశం

రాయికల్(, వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలోని మార్కండేయ పంక్షన్ హాల్ లో హెచ్ డి ఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం మిల్లు కార్మికులతో సమావేశం నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు హేమంత్ గోసావి మాట్లాడుతూ బొంబాయి మిల్లుల్లో పనిచేసిన కార్మికులకు ఇండ్లు ఇప్పించేందుకు సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశములో ఉపాధ్యక్షులు లక్ష్మీకాంతం పాటిల్, సభ్యులు గణపతి బోస్లే, ఉత్తమ్ సిందే, రవిందర్ సిందే, దత్తురామ్ సరాతే, తెలంగాణ సభ్యులు గాజెంగి రమేష్, మిట్టపల్లి రాంచంద్రం, గాజంగి పోశెట్టి, గాజంగి రవి, సిరిపురం భూమయ్య, శ్రీధర్, మిల్లు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మల్లికార్జున రేణుక మాత మూడవ వార్షికోత్సవ కళ్యాణం మహోత్సవం



కామారెడ్డి వాచ్ టుడే మార్చ్ 3 : రామారెడ్డి మండలం గొల్లపల్లి గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవము మూడవ వార్షికోత్సవము ఉన్నందున ఈరోజు శ్రీ మల్లికార్జున స్వామి రేణుక ఎల్లమ్మ దేవి కళ్యాణం అన్న ప్రసాదము మరియు అగ్నిగుండాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది కావున మల్లన్న దేవుని దర్శనం చేసుకుని తెలంగాణ రాష్ట్రము ఎల్లారెడ్డి నియోజకవర్గం సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఉండాలని దేవుని వేడుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో సదాశివ నగర్ మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు శ్రీ కాలభైరవ స్వామి టెంపుల్ మాజీ చైర్మన్ గంజి సతీష్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పడిగెల శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జంగం లింగం గొల్లపల్లి బీ ర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రెడ్డి మల్లేష్ మాజి వార్డ్ నెంబర్ మల్లేష్ , కృష్ణ యాదవ్ ,నరేష్ సుమన్ ,మహేష్ ,కిషన్ ,ధర్మపురి మరియు గ్రామ ప్రజలు యాదవ సంఘం సభ్యులు పాల్గొనడం జరిగినది.

## క్యాన్సర్ బాధితురాలికి సకాలంలో ఓ పాజిటివ్ రక్తం అందజేత

### ఆరవసారి రక్తదానం చేసిన మురికి వంశీకృష్ణ



కామిరెడ్డి వాయిస్ టుడే మార్చ్ 3: కామారెడ్డి జిల్లా ముత్యంపేట్ గ్రామానికి చెందిన మంగళపల్లి విజయ (51) క్యాన్సర్ వ్యాధితో హైదరాబాద్ లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నడంతో వారికి ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో వెంటనే స్పందించి మురికి వంశీకృష్ణ సహకారంతో ఓ పాజిటివ్ రక్తాన్ని అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న మహిళకు సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణదాతగా నిలిచి ఆరవసారి రక్తదానం చేసిన మురికి వంశీకృష్ణ కు ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ తరపున అభినందనలు తెలియజేశారు.ప్రతిరోజు చాలామంది వివిధ చికిత్సల నిమిత్తమై రక్తం కావాలని ప్రార్థించడం జరుగుతుందని వారికి కావలసిన రక్తాన్ని సకాలంలో అందజేయాలంటే రక్తదాతలు ముందుకు రావాలి రక్తదానం చేయాలనుకున్నవారు వారి యొక్క వివరాలను 9492874006 నెంబర్ కి సంప్రదించాలని అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మేస్త్రీలదే కీలక పాత్ర**

**ఇందిరమ్మ ఇండ్ల మేస్త్రీలకు శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 3: భద్రాద్రి కొత్తగూడెం లోని ప్రగతి మైదానంలో జరిగిన కార్యక్రమంలో

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఇండ్ల నిర్మాణంలో మేస్త్రీలదే కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సోమవారం నేషనల్ నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్స్ ( న్యాక్ ) వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల మేస్త్రీల శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణంలో నాణ్యత, గట్టితనం ఉండేలా, వ్యయాన్ని తగ్గించేలా, ఇంటి నిర్మాణ సామగ్రి వృథా కాకుండా సద్వినియోగం చేసుకోవడం వంటి అంశాలపై మేస్త్రీలకు శిక్షణ ఇస్తున్నారని అన్నారు.పేదలకు తక్కువ ఖర్చుతో పటిష్ఠంగా, పూర్తి భద్రతతో ఇండ్లు ఎలా నిర్మించాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఇంటిని 400 చదరపు అడుగుల లోపు నిర్మించాలని సూచించారు.ప్రభుత్వం అందజేసే రూ.5లక్షలతో క్వాలిటీతో ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ ఇందిరమ్మ ఇండ్ల పథకం లో భాగంగా నాలుగు దశల్లో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మొదటి విడతగా బేస్మెంట్ పూర్తి అయిన తర్వాత లక్ష రూపాయలు, రెండవ విడతగా గోడల నిర్మాణం పూర్తి అయిన తర్వాత లక్ష 25 వేల రూపాయలు, మూడవ విడత స్లాబ్ పూర్తయిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు నాల్గవ విడతగా ఇంటి నిర్మాణం పూర్తి అయిన తరువాత లక్ష రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.పేదలకు నిర్మించే ఇండ్లను నాణ్యంగా మరియు దృఢంగా నిర్మించాలన్నారు. ఆరు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా మేస్త్రీలకు టీ షర్ట్ లు, హెల్మెట్, బ్యాగు పంపిణీ చేశారు. శిక్షణ కార్యక్రమంలో 30 మంది మేస్త్రీల కు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి శంకర్, మెప్మా పి డి రాజేష్, న్యాక్ అధికారిని హెప్సిబా , ఇన్స్పెక్టర్ కరుణాకర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## చీకటి కార్తీక్‌ను సన్మానించిన ఐవైసి లక్ష్మిదేవిపల్లి అధ్యక్షులు ఈశ్వర్ బృందం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 3 : యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ ను లక్ష్మిదేవిపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జల్లారపు ఈశ్వర్ ఆధ్వర్యంలో యువత మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చీకటి కార్తీక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి రాష్ట్ర ఐవైసి అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, సారథ్యంలో ప్రతి ఒక్క కార్యకర్త సైనికులు లాగా పనిచేయాలని చెప్పారు. జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ అధ్యక్షతన మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంతో పాటుగా, తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని జల్లారపు ఈశ్వర్ అన్నారు. ఆయన వెంట జల్లారపు నిరంజన్, నవీన్ కృష్ణ, శేఖర్, శివ, రవి, ఈశ్వర్, గణేష్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## జాదవ్‌పూర్ యూనివర్సిటీ విద్యార్థులపై దాడికి పాల్పడిన టిఎంసి గుండలపైన కఠిన చర్యలు తీసుకోవాలి

**పశ్చిమ బెంగాల్ విద్యాశాఖ మంత్రి బ్రత్య బసు తన పదవికి రాజీనామా చేయాలి**

**కాంపెల్లి అరవింద్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు**

కరీంనగర్, మార్చి 033 (వాయిస్ టుడే): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ శాతవాహన యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో మెయిన్ గేట్ ముందు దాడి కి పాల్పడిన తృణమూల్ కాంగ్రెస్ గుండాలపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని, టిఎంసి విద్యా శాఖ మంత్రి బ్రత్య బసు రాజీనామా చేయాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ విద్యాశాఖ మంత్రి బ్రత్య బసు మరియు అతని అనుచరులు విద్యార్థులపై దాడి చేయడం సిగ్గు మాలిన చర్యగా అని వారు అన్నారు.టిఎంసి యూనివర్సిటీ టీచర్స్ ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరు అయ్యేందుకు వచ్చిన విద్యా శాఖ మంత్రికి విద్యార్థులు శాంతి యుతంగా నిరసన తెలియచేసి,వినతిపత్రం ఇవ్వడానికి ప్రయత్నించినప్పుడు వారిని హింసించారు.పశ్చిమ బెంగాల్ లో 2017నుండి ఎన్నికలు జరగడం లేదు చివరి ఎన్నికలు 2020 లో ముగిశాయి దానితో విద్యార్థులు ఎన్నికలు నిర్వహించాలి అని కోరితే ఇలా రక్షసత్వంగా వ్యవహరించడం ఏ మాత్రం సమంజసం అని వారు ప్రశ్నించారు.ప్రశ్నిస్తే అక్రమంగా అరెస్టులు చేయడమా ? విద్యార్థులపై నేరుగా వాహనాన్ని ఎక్కించి తొక్కుకుంటూ విద్యార్థులను చంపివేసే ప్రయత్నమే అక్కడ జరిగింది,విద్యాశాఖ మంత్రి తప్పుడు కేసు విద్యార్థులపై పెడుతే అస్సలు సహించబోము అని అన్నారు.విద్యార్థుల న్యాయమైన డిమాండ్ లను వెంటనే పరిష్కరించాలి, అక్రమ కేసులు ఎత్తివేయాలని దేశవ్యాప్తంగా విశ్వవిద్యాలయాలలో విద్యార్థి సంఘం ఎన్నికలు నిర్వహించాలి అని డిమాండ్ చేశారు.వెంటనే పశ్చిమ బెంగాల్ విద్యా శాఖ మంత్రి తన పదవికి రాజీనామా చేసి విద్యార్థులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి అన్నారు.విద్యార్థులపై ఇలాంటి దాడులు నిర్వహిస్తే దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలకు విద్యార్థులు కథం తొక్కుతారు అని తెలియచేశారు.ఈ కార్యక్రమంలోఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ అధ్యక్షులు చిట్యాల రాజు,ప్రధాన కార్యదర్శి ఇందురి రాకేష్ నాయకులు మహేందర్, సందీప్,సాయి కుమార్, దీక్షిత్,అరుణ్,సందీప్ ,వసంత్,నరేష్,ప్రవీణ్,వినోద్ ,భీమ్ పాల్గొన్నారు.




## ఇసుక అక్రమంగా రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

జమ్మికుంట మార్చ్ 3 (వాయిస్ టుడే): జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం జమ్మికుంట మండల పరిధిలోని విల్లాసాగర్, గంద్రపల్లి, తనుగుల, వావిలాల, గ్రామాల మానేరు నది పరివాహక ప్రాంతం నుండి అక్రమంగా ఇసుకను తవ్వి రవాణా చేస్తున్న వారిపైన చట్టపరమైన చర్యలు అన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో వారు మాట్లాడుతూ మానేరు పారివాహక ప్రాంతం గ్రామ ప్రజలు, రైతులు, అక్రమంగా మానేరు నుండి ఇసుక తీయడం వలన భూగర్భ జలాలు అడుగంటి మానేరు వాగును అనుకొని ఉన్న రైతుల పంట పొలాలకు నీరు అందక పంట పొలాలు ఎండుతున్నాయని ఇప్పటికైనా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి మానేరు పరివాహక ప్రాంతం నుండి ఇసుకను అక్రమంగా తవ్వకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని రైతులు మా దృష్టికి మా పాలకవర్గం దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు.అక్రమంగా ఇసుకను తరలించే ట్రాక్టర్లు అతివేగంతో నడుపుతూ అనేక ప్రమాదాలకు కారణంగా మారుతున్నాయని, ఈ మధ్యకాలంలో అతివేగం వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ మధ్యకాలంలో ఒక కుటుంబం పెద్ద చనిపోయి ముగ్గురు పిల్లలు అనాథలు అయ్యారని, వాహనాలను ఎలాంటి పేపర్లు లేకుండా, పేపర్లు ఉన్న ట్రాక్టర్ యజమాన్యం ఆర్టిఏ అధికారులు అతివేకంగా వెళ్లకుండా ట్రాక్టర్లకు లాకులు బిగించిన, ఆ లాకులను తొలగించి అధిక వేగంతో. టాక్టర్లను నడుపుతూ అనేక ప్రమాదాలకు కారణం అవుతున్నారని, ఈ విషయమై రైతులు స్వయంగా రెవెన్యూ అధికారులకు పోలీస్ అధికారులకు సమాచారం ఇచ్చినా కానీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏంటని చైర్మన్ అన్నారు. ఈ అక్రమ రవాణా పై జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ , ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్, నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు దృష్టికి తీసుకెళ్లి అక్రమంగా ఇసుకను తవ్వుతూ అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వాళ్ళ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. జమ్మికుంట మండల రెవెన్యూ అధికారులు పోలీస్ సిబ్బంది మైనింగ్ అధికారులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు వారికి ప్రోత్సహిస్తున్నారు తప్ప అక్రమ ఇసుకను రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని అన్నారు. ఇప్పటికైనా స్థానిక అధికారులు అక్రమ రవాణా చేసే వారి పైన ఉక్కు పాదం మోపి రైతుల పొలాలు ఎండిపోకుండా, పొలాలకు నీటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే అతివేగంతో నడిపే ట్రాక్టర్లను గుర్తించి ఆ వాహనాలు సీజ్ చేయాలని వారు అధికారులను కోరారు.

# పోలీసులకు దీటుగా ఎక్సైజ్ శాఖ పని చేయాలి

**పురోగతిపై సంతృప్తి మరింత కృషి దిశగా పయనించాలని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి అదేశాలు.**

**ఖమ్మం,కొత్తగూడెం,పెద్దపల్లి, కాగజ్‌నగర్ , నిర్మల్ ప్రాంతాలకు చెందిన 86 మందికి డైరెక్టర్ చేతుల మీదుగా క్యాష్ అవార్డులు**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 3 : ఎక్సైజ్ అధికారుల నుంచి కానిస్టేబుల్ వరకు పోలీసులకు దీటుగా పని చేసిడిపార్టుమెంట్‌కు మంచి పేరు తీసుక రావాలని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబికమలాసన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఖమ్మం, కొత్తగూడెం, పెద్దపల్లి, కాగజ్‌నగర్, నిర్మల్ ప్రాంతాలకు చెందిన 86 మందికి ఎక్సైజ్ అధికారుల నుంచి కానిస్టేబుల్ వరకు డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి చేతుల మీదుగా క్యాష్ అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం ఎక్సైజ్‌శాఖ (అబ్కారీ భవన్) సమావేశ మందిరంలో జరిగింది.

తెలంగాణలో ఎక్సైజ్‌శాఖ పట్టుకుంటున్న గంజాయిలో 90 శాతం గంజాయిని భద్రాద్రి కొత్తగూడెం , ఖమ్మం జిల్లాలో పట్టుకోవడం అనందంగా ఉంద%-%న్నారు. ఏఓబీ నుంచి వస్తున్న గంజాయిని పట్టుకోవడంతో పాటు ఇతర మార్గాల్లో కూడ గంజాయి తరలివెలుతున్న మార్గాలను కనిపెట్టాలన్నారు. ఏపీ, ఒరిస్సాల్లో పండుతున్న గంజాయి దేశంలోని అన్ని ప్రాంతాలకు వెలుతుంద%-%ని అన్నారు. నేరస్థులకు శిక్షలు పడినపుడు నిందితులకు నేరం చేయాలంటే భయం వేస్తుందని అన్నారు.

గంజాయిని పట్టుకున్నప్పుడు పంచనామా నుంచి కేసు ట్రయల్, శిక్షణలు పడేవిధాంగా చార్జీషీట్స్ రాయాలని సూచించారు. ప్రస్తుతం ఎక్సైజ్ శాఖ పని తీరు బాగుందని, మరింతగా కృషి చేసి ప్రభుత్వం అదేశించిన రీతిలో గంజాయి, డ్రగ్స్‌ను లేకుండా చేయడానికి ప్రయత్నాలు చేయాలన్నారు. ఖమ్మం, కొత్తగూడంలో 72 మందికి, పెద్దపల్లి, సుల్తానాబాద్ నుంచి 8 మందికి, కాగజ్‌నగర్, నిర్మల్ నుంచి 3 ముగ్గరికి, అపరేషన్ ధూల్‌పేట్‌లో భాగంగా ఎక్సైజ్ సూపరిండెంట్ నంద్యాల అంజి రెడ్డి, సీఐలు మదుబాబు, గోపాల్ నగదు రివార్డులను అందించారు.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌తోపాటు జాయింట్ కమిషనర్ ఖురేషి, కరీంనగర్, ఖమ్మం డిప్యూటి కమిషనర్లు డేవిడ్ రవికాంత్, జనార్ధన్‌రెడ్డి అసిస్టేంట్ కమిషనర్లు ప్రణవీ, గణేష్‌లతోపాటు ఎక్సైజ్ సూపరిండెట్లు నంద్యాల అంజి రెడ్డి, పెద్దపల్లి, నిర్మల్ మహిపాల్, రజాక్, ఏఈఎస్‌లు తిరుపతి, కరమ్‌చంద్ పాల్గొన్నారు. ఏ సి గణేష్,సీఐ రహిమ్‌ఉన్నిషా బేగం, హెడ్ కానిస్టేబుల్ రహిమ్‌లను డైరెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.



## దర్గాను తొలగించి ప్రభుత్వ భూమిలో పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

**ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేన ఎన్మన్ గండ్ల గ్రామస్తులు**

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా మార్చు 3 :(జడ్చర్ల )నవాబు పేట్ మండలం పరిధిలో ఉన్న ఎన్మన్ గండ్ల గ్రామ సమీపంలో ఉన్న 325 సర్వే నంబర్ లో గత కోన్ని సంవత్సరాలుగా దర్గా ఉండేది దానిని కొందరు తొలగించి వేరొకచోట నిర్మించడం జరిగిందని, ఒకచోట నుండి మరొక చోటకు మార్చడానికి ఉండదు కానీ గణికుంట భూమిని మాజీ సర్పంచ్ రావుఫ్ షరీఫ్ కుమారుడైన రియాజ్ అనే వ్యక్తి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్మగా ఉన్న పురాతన కాలం నుండి ఉన్న దర్గాను తీసి వేరే ఒక చోట నిర్మించడం జరిగింది పక్కనే ఉన్న 330 ప్రభుత్వం భూమిలో నిర్మించడం జరిగింది పట్టా పొలంలో ఉన్న దర్గాను తీసి ప్రభుత్వం భూమిలో నిర్మించడంతో యన్మంగండ్ల గ్రామానికి చెందిన వ్యక్తులు అనుమానం వ్యక్తం చేస్తూ సోమవారం మండల తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు దర్గాను కూల్చి నిర్మించిన వారిపై చర్యలు తీసుకోవాలని మండల ఎమ్మార్వో శ్రీనివాసులు కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఎండి అమిద్, జమీల్, కోస్గి రాజు, నర్సింలు, రాజు, రాఘువేందర్, తదితరులు పాల్గొన్నారు.



## గోపినాథ్, నాగదీపికలను ఆశీర్వదించిన వున్నం బ్రహ్మయ్య

పాలేరు,మార్చి 3(వాయిస్ టుడే): నియోజకవర్గంలోని అప్పల నరసింహాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు చుంచు ధర్మయ్య -భవాని దంపతుల కుమారులు గోపినాథ్ వెడ్స్ నాగదీపికల వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు...ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మరికంటి రేణుబాబు ,గ్రామ కమిటీ అధ్యక్షులు శీలం వెంకట నరసయ్య, సెక్రెటరీ బందెల ప్రసాద్, ఉపాధ్యక్షులు రాఘం విజయ్ ,నాయకులు సుంచు నాగేంద్రబాబు,కొండపల్లి నరసింహారావు ఎరగల కృష్ణ, కందుల వీరేశ,మండల సోషల్ మీడియా మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభను సన్మానించిన మెటుపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది



మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి మార్చ్ 3: సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాస రచన పోటీలలో భాగంగా జగిత్యాల జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి పొందిన జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీ.కాం. ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని మంగిలపల్లి ప్రతిభను సోమవారం రోజున కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య నేతృత్వంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టీ.దేవన్న సమక్షంలో కళాశాల బోధన,బోధనేతర సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్,వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ. ప్రతిభ చేసిన కృషి వల్ల కళాశాలకు మంచి పేరు,ప్రతిష్టలు పెరిగాయని అన్నారు. అందుకు ప్రతిభను ప్రత్యేకంగా ప్రశంసిస్తూ,భవిష్యత్తులో ప్రతిభ వివిధ రంగాలలో మంచి స్థానాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కో ఆర్డినేటర్ బిల్ల రాజేందర్,కామర్స్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ మనోజ్ కుమార్ లతో పాటు లెక్చరర్లు గట్టయ్య, అంజయ్య శ్రీకాంత్,సత్తయ్య, బోధనేతర సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్

కథలాపూర్.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి మార్చ్ 3: జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం పోతారం గ్రామములోని గొళ్ళెం హన్మక్క భర్త గంగారాం గారి ఉదయం 9:30 నిమిషాలకు సాట్ సర్క్యూట్ కరెంట్ వల్ల గుడిసె కాలిపోవడంతో ఒక్క లక్ష రూపాయలు ఆర్థిక నష్టం జరిగింది. తన వంతుగా ఒక సోదరుడుగా మాజీ ఎంపీటీసీ కథలాపూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐదు వేల రూపాయలు ఇవ్వడం జరిగింది.



# అర్హులందరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

పాలేరు, మార్చి 3 (వాయిస్ టుడే): రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నాలుగు గ్యారెంటీ లు అమలు చేయుటకు పైలెట్ ప్రాజెక్టు కింద ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామాన్ని ఎంపిక చేశారని, గ్రామంలో అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సిపిఎం పాలేరు డివిజన్ కమిటీ సభ్యులు పెరుమాళ్ళ పల్లి మోహన్ రావు డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని ఆరెంపుల గ్రామంలో సోమవారం సిపిఎం పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని గ్రామసభ సందర్భంగా జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు గ్రామస్తులకు హామీ ఇచ్చారని, గ్రామంలో ఉన్న అర్హులైన వారందరూ కూడా తమకు ఇళ్ళు వస్తుంద ని చాలా ఆశపడ్డారని అన్నారు.ఇప్పుడు వారి ఆశలన్నీ ఆవిరి అయిపోయాయనివాపోయారు.

గ్రామంలో గ్రామ సభ సందర్భంగా అధికారులు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయాలని ఆదేశాలిచ్చారని దానికి అనుగుణంగా గా గ్రామంలో ఉన్న అన్ని పార్టీల వారు ప్రజలందరూ కూర్చొని 157 మంది లబ్ధిదారులను గుర్తించారని తర్వాత అధికారులు కావాలని జాబితాని కుదించారని ఆరోపించారు. రోజుకు ఒక మాట చెబుతూ ప్రజల్ని ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆగ్రహించారు. కొద్ది మంది పేదలకు మీకు ఇల్లు మంజూరు చేయబడిందని,ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇళ్లను కూల్చివేసి పక్కా గృహం నిర్మించుకోవాలని హామీ ఇచ్చారని, తీరా నీకు ఇల్లు రాలేదు ఎల్ త్రీ లో మీ పేరు ఉందని చెబుతూన్నారని ఆందోళన చెందారు. వారి హామీలను నమ్మి ఇప్పుడు ప్రస్తుతం ఇల్లు కూలకొట్టుకున్నవారు ఏమి చేయాలో అర్థం కాక ఇబ్బంది పడుతున్నారని మండిపడ్డారు.



గ్రామంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూ చేసేంతవరకు సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో అనేక రకాల పోరాట నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ళకు అనఅర్హులు గా ప్రకటించిన అర్హులైన వారికి హామీ ఇచ్చారు . అర్హులైన ప్రతి ఒక్కరికి ఎలాంటి షరతులు లేకుండా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించిన నమూనాలను కాకుండా ప్రజలకు లబ్ధిదారులకు అనుకూలంగా ఉండే విధంగా ఇల్లు నిర్మించుకున్న దానికోసం ఆకాశం కల్పించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వల్లూరు సీతారామరెడ్డి, పార్టీ నాయకులు గుండె తిరపయ్య, షేక్ పాష, చిర్రా లాలు, సాదక్, అంజద్, అనిల్, వెంకటేశ్వర్లు, గుండె గోపి,పలువురు ఇందిరమ్మ ఇల్లు కు అర్హులైన లబ్ధిదారుల పాల్గొన్నారు.